SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : శుక్రవారం 25 సెప్టెంబర్ 2020 ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం VAARTAVALI TELUGU DAILY పేజీలు : 8 రూ. 1.00 సంపుటి 5 సంచిక 214

### సీఎం జగన్‌ను చూస్తుంటే

## వైఎస్సార్ గుర్తుకు వచ్చారు



**హైదరాబాద్, వార్తావళి, సెప్టెంబర్ 24 :** బుధవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పంచెకట్టు, తిరునామంతో.. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఊరేగింపుగా వెళ్లి శ్రీవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ప్రవర్తన అచ్చం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని పోలి ఉందని చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు డాక్టర్ ఎంవీ సౌందరరాజన్ అన్నారు. సీఎం జగన్‌ను చూస్తుంటే ఆయన తండ్రి వైఎస్సార్ గుర్తుకు వచ్చారని చెప్పారు. ఈ మేరకు గురువారం ట్విటర్‌లో ఓ వీడియో షేర్ చేశారు. ఆ వీడియోలో "వైఎస్సార్ ఇవాళ లేరే అని అనుకున్నాను.. కానీ, ఆయన పోలేదు. ఆయన ఉన్నారనేది ఇప్పుడు వైఎస్ జగన్ రూపంలో ప్రపంచమంతా చూసింది. ప్రపంచవ్యాప్తంగా మీకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం కూడా మీరు తిరుమలలో ఉంటున్నందుకు చాలా సంతోషం. ధార్మిక పరిషత్ అమల్లోకి రావాలి. అందుకు మీ సహకారం అవసరం" అని సౌందరరాజన్ పేర్కొన్నారు.

## భూ సంస్కరణలపై కేబినెట్ సబ్‌కమిటీ భేటీ



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** రెవెన్యూ భూముల సంస్కరణల మంత్రి వర్గ ఉప సంఘం భేటీ గురువారం జరిగింది. డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మంత్రులు కురసాల కన్నబాబు, అనిల్‌కుమార్ యాదవ్ సమావేశమయ్యారు. సీసీఎల్ఏ నీరబ్‌కుమార్, రెవెన్యూ కార్యదర్శి ఉషారాణి హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుత రెవెన్యూ సంబంధిత సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. భూ రికార్డుల ప్రక్షాళన చేస్తూ సమస్యలు తగ్గించేలా అందరికీ ఆమోదయోగ్యమైన సూచనలపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. ప్రజలకు సులభతరమైన రెవెన్యూ సేవలు, సమగ్ర సర్వే, పక్కాగా భూ రికార్డులు పరిశీలన,సూచనలు చేయడమే లక్ష్యంగా చర్చ సాగింది. 22ఏ కింద ఉన్న భూములపై అధ్యయనం చేయాలని కమిటీ నిర్ణయించింది. ఎస్టేట్, ఇనాం భూములపై సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయ భూములను అతి తక్కువగా నామినల్ రుసుము చెల్లించి కన్వర్ట్ చేసి రూ.కోట్లు ఆర్జిస్తున్నారనే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఫ్రీడం ఫైటర్స్, మాజీ సైనికులకు ఇచ్చిన భూముల ఫిర్యాదుల పట్ల సమగ్ర విచారణ చేసి తగిన న్యాయం చేయాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. క్షేత్ర స్థాయి సమస్యలు తెలుసుకునేందుకు నెల రోజులపాటు స్పందన ఫిర్యాదులను అధ్యయనం చేయాలని మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయించింది.

## కొడాలి నాని వ్యాఖ్యలపై భాజపా ఆగ్రహం



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు నిరసనగా భాజపా శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి. ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భాజపా నాయకత్వం ... రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు, ఆర్డీఓ కార్యాలయాల ఎదుట నిరసన తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా గురువారం అన్ని జిల్లా కేంద్రాల్లో భాజపా శ్రేణులు ఆందోళనకు దిగాయి. కొడాలి నానిని మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని, భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పలు చోట్ల భాజపా శ్రేణులను పోలీసులు అరెస్టు చేయడం ఉద్రిక్తతలకు దారితీసింది. విజయవాడలో నిర్వహించిన ధర్నాలో భాజపానేత విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుపతిలో భానుప్రకాశ్‌రెడ్డి, కడపలో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. హిందూ సమాజాన్ని కొడాలి నాని అవమాన పర్చారని మండిపడ్డారు. గుడివాడలో భాజపా నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు.

## పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

## పీజీఈసెట్ హాల్ టికెట్లను విడుదల



**విశాఖపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 24 :** ఆంధ్రా యూనివర్సిటీ పీజీఈసెట్ హాల్ టికెట్లను విడుదల చేసింది. విద్యార్థులు హాల్ టికెట్లను sche.ap.gov.in అనే అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపింది. కాగా ఈ నెల 28,29,30 తేదీలలో ఈ పీజీసెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షను రెండు షిఫ్టులుగా నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 వరకు నిర్వహిస్తారు. కరోనా నిబంధనలను దృష్టిలో ఉంచుకుని అధికారులు పరీక్ష నిర్వహిస్తారు. సామాజిక దూరం, మాస్కులు ధరించడం వంటివి పాటిస్తూ విద్యార్థులు పరీక్షకు హాజరవ్వాల్సి ఉంటుంది.

## ఏపీ రాజధానిగా అమరావతి ఉండాలన్న అభిప్రాయానికి జనసేన కట్టుబడి ఉంది



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** ఏపీ రాజధానిగా అమరావతి ఉండాలన్న అభిప్రాయానికి కట్టుబడి ఉన్నట్లు జనసేన చెబుతోంది. హైకోర్టు ఆదేశాలతో తన అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో పలు అంశాలు ప్రస్తావించింది. మూడు రాజధానుల ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి.. రాజ్యాంగ, న్యాయపరమైన ప్రాతిపదిక లేదంటూ తన అభిప్రాయాన్ని హైకోర్టుకు తెలియజేసింది జనసేన. ప్రభుత్వం చట్ట సభల సాంప్రదాయాన్ని, రూల్స్‌ని అతిక్రమించి బిల్లులను ఆమోదింపచేసుకుందని తెలిపింది. రాజధాని అంశం ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల మధ్య వ్యక్తిగత గొడవగా మారిందని అభిప్రాయపడింది. రాజధానిపై హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో కీలక అంశాల తెలిపింది.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసుపై సీబీఐ దూకుడు

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** మాజీ మంత్రి, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులు సీబీఐ దూకుడు పెంచింది. గురువారం పలువుర్ని సీబీఐ అధికారుల అదుపులో తీసుకున్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి సన్నిహితుడు ఉదయ్ కుమార్ రెడ్డిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఉదయ్ కుమార్ రెడ్డి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.. ఆయన యురేనీయం కర్మగారంలో ఉద్యోగికాగా.. అతడ్ని సీబీఐ అధికారులు ప్రశ్నిస్తున్నారు.అంతక ముందు పులివెందులలో పలువురు అనుమానితులను సీబీఐ విచారించింది. చెప్పుల షాప్ యజమాని మున్నా, అతడి కుటుంబ సభ్యులను సీబీఐ అధికారులు విచారించారు. చెప్పుల షాపు యజమాని అయిన మున్నా బ్యాంక్ లాకర్‌లో రూ. 48 లక్షల డబ్బు, 25 తులాల బంగారాన్ని అధికారులు గుర్తించారు. మరికొన్ని బ్యాంక్ ఖాతాల్లో రూ. 20 లక్షల ఎఫ్‌డీలు ఉన్నట్లు సీబీఐ తేల్చింది.



## విలేకరులు కావలెను

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం, విశాఖ పశ్చిమం, తూర్పు, పాడేరు, అరకు ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జిల్లా ఇన్‌చార్జ్‌లుగా కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7032034001, 8500159006

## కరోనాతో కేంద్ర మంత్రి కన్నుమూత

### ప్రముఖుల సంతాపం..



**దిల్లీ:** కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి సురేశ్ అంగడి కన్నుమూశారు. ఇటీవల కరోనా బారినపడిన ఆయన దిల్లీ ఎయిమ్స్‌లో చికిత్సపొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. కర్ణాటకలో ఇటీవల భాజపా ఎంపీ అశోక్ గస్తీ కరోనాతో మృతిచెందగా.. తాజాగా బెళగావి లోక్‌సభ సభ్యుడు సురేశ్ అంగడి ప్రాణాలు కోల్పోవడంతో విషాదం నెలకొంది. కరోనాతో మృతిచెందిన తొలి కేంద్రమంత్రి సురేశ్ అంగడి కావడం గమనార్హం. బెళగావి లోక్‌సభ నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఆయన ఎంపీగా గెలుపొందారు.

**నేపథ్యం ఇదీ..**

కర్ణాటకలోని బెళగావి జిల్లాలోని కేకే కొప్ప గ్రామంలో చెనబసప్ప అంగడి, సోమవ్వ అంగడి దంపతులకు 1955 జూన్ 1న సురేశ్ జన్మించారు. ఆయనకు భార్య మంగల్ సురేశ్ అంగడి, కుమార్తెలు స్ఫూర్తి, శారద ఉన్నారు. సురేశ్ అంగడి 1996-99 మధ్య కాలంలో జిల్లా భాజపా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత 2000-2004 మధ్య బెళగావి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా కొనసాగారు. 2001 నుంచి 2004 వరకు భాజపా బెళగావి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన 2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత 2014లోనూ వరుసగా మూడోసారి లోక్‌సభకు ఎన్నికైన ఆయన పలు పార్లమెంట్ కమిటీల్లో సభ్యుడిగా కొనసాగారు. 2019లో నాలుగోసారి భాజపా నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఆయన కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రిగా సేవలందించారు.

**ప్రముఖుల సంతాపం..**

"కేంద్ర రైల్వే సహాయ మంత్రి సురేశ్ మరణవార్త నన్ను షాక్‌కు గురిచేసింది. సురేశ్ తన నియోజకవర్గం బెళగావి అభివృద్ధి కోసం విశ్రాంతి లేకుండా శ్రమించారు. ఆయన పట్టుదలతో ప్రజాసేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా"

**- రామ్‌నాథ్ కోవింద్, భారత రాష్ట్రపతి**

"కరోనాతో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సురేశ్ అంగడి మరణించడం ఎంతో బాధాకరం. భాజపాకు ఆయన చేసిన సేవలు ఎనలేనివి. కర్ణాటకలో భాజపా బలోపేతం కావడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం. ఎంపీగా, కేంద్రమంత్రిగా నిబద్ధతతో సేవలందించారు. వారి కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా"

**- నరేంద్రమోదీ, భారత ప్రధాని**

"సీనియర్ భాజపా నేత, కేంద్ర రైల్వే సహాయ మంత్రి సురేశ్ మరణవార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విషయాన్ని నేను నమ్మలేకపోతున్నాను. సురేశ్ మృతి పార్టీకి, రాష్ట్రానికి మాత్రమే కాదు దేశానికి తీరని లోటు. ఆయన మర్యాదపూర్వక వ్యక్తిగా ప్రజాదరణ పొందారు. ఆయన కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా"

**- యడియూరప్ప, కర్ణాటక సీఎం**

## ఏపీ టీడీపీ కమిటీలపై కసరత్తు



**హైదరాబాద్, వార్తావళి, సెప్టెంబర్ 24 :** ఏపీ టీడీపీ కమిటీలపై కసరత్తు కొనసాగుతోంది. పార్టీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేస్తుండటంతో కొత్త, కొత్త పేర్లు తెరపైకి వస్తున్నాయి. కమిటీల్లో భారీ మార్పులు చేయాలని అధినేత చంద్రబాబు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు పేరు దాదాపు ఖాయమైందని..ఇంతలోనే అధ్యక్ష పదవి రేసులో మరొకరి పేరు తెరపైకి వచ్చింది. తాజాగా నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర పేరు రాష్ట్ర అధ్యక్ష పదవికి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## విజయవాడ శివారులో భారీగా గంజాయి పట్టివేత



**విజయవాడ, వార్తావళి, సెప్టెంబర్ 24 :** విజయవాడ శివారులో 800 కిలోల గంజాయిని టాస్క్?ఫోర్స్? పోలీసులు పట్టుకున్నారు. మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారంతో రామవరప్పాడు వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టగా... లారీలో తరలిస్తున్న సుమారు రూ.40 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నర్సీపట్నం నుంచి కొయంబత్తూరుకు గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని లారీని సీజ్? చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మీడియా పాయింట్ కంటైనర్ ప్రారంభం



**తాడేపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద పూర్తి స్థాయిలో సిద్ధం చేసిన మీడియా పాయింట్ పాత్రికేయులకు అందుబాటులోనికి వచ్చిందని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరు టి. విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద గురువారం మీడియా పాయింట్ కంటైనర్ ను కమిషనరు ప్రారంభించారు. ఈసందర్భంగా టి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ మీడియా వారికి ఉపయోగపడేలాగా మీడియా పాయింట్ ను అత్యాధునిక వసతులతో కూడి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుండి మీడియా పాయింట్ ను పాత్రికేయులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఇందులో రెండు కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్, వైఫై, రెండు ఏసిలు, కేబుల్ కనెక్షన్ తో కూడిన టెలివిజన్, మంచినీటి సదుపాయంను కూడా పాత్రికేయులకు అందుబాటులోనికి తెస్తున్నామన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక పై గౌరవ ముఖ్యమంత్రివర్యులను కలుసుకునే మంత్రులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు వారి సందేశాలను ఈమీడియా పాయింట్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. మీడియావారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ పాత్రికేయుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిందని, దీనిని చక్కగా వినియోగించుకునే బాధ్యత మీ పై ఉందన్నారు. సమాచార శాఖ పరంగా విలేఖరులు సూచనలు మేరకు భవిష్యత్తులో మరింత ఆధునీకరించేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ విలువైన సూచనలను, సలహాలను కోరుతున్నామన్నారు. మీడియా పాయింట్ ఏర్పాటు చేయడంలో సియం కార్యాలయ అధికారులు, గణేష్, సమాచార శాఖ అధికారులు, తదితరులు కంటైనర్ ను తీసుకురావడంలో ఎంతో సహకారం అందించారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అడిషినల్ డైరెక్టరు డి.శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, తేళ్ల కస్తూరి, ఆర్ఎఇ కృష్ణా రెడ్డి, డిప్యూటి డైరెక్టరు ఐ. సూర్యచంద్రరావు, మీడియామిత్రులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఏపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను.
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu333@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు
YouTube

# జాతీయం- అంతర్జాతీయం

## అమెరికన్ ఓటర్లకు ట్విటర్ అవగాహన




అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. ఆ దేశ ఓటర్లకు ఎన్నికల అవగాహన పెంపొందించేందుకు ఓ భారీ ప్రయత్నాన్ని ప్రారంభించినట్టు సామాజిక మాధ్యమం ట్విటర్ ప్రకటించింది. మంగళవారం అమెరికా జాతీయ ఓటరు నమోదు దినోత్సవం సందర్భంగా పేరుతో ఓ ఆన్‌లైన్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా ఆ దేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, నిబంధనలను గురించిన పూర్తి సమాచారం ఓటర్లకు అందుతుందని సంస్థ వెల్లడించింది. దీనికోసం తాము అధికారిక 'నేషనల్ ఓటర్ రిజిస్ట్రేషన్ డే' కార్యక్రమంతో సంయుక్తంగా కృషి చేస్తున్నట్టు సంస్థ తెలిపింది. ఈ సమాచారం 40 భాషల్లో అందుబాటులో ఉంటుందని, యూజర్లు తమకు అనువైన భాషను ఎంచుకోవచ్చని ట్విటర్ వెల్లడించింది. ఈ కార్యక్రమం ద్వారా మరింత మంది ఓటర్ల నమోదుకు, రిజిస్ట్రేషన్ల నిర్ధారణకు, ఎన్నికల చర్చల్లో పాల్గొని తమ అభిప్రాయాన్ని మరింత స్పష్టంగా వెలిబుచ్చేందుకు వీలవుతుందని ట్విటర్ ఈ సందర్భంగా వివరించింది. కీలక వ్యక్తుల ఖాతాలకు మరింత భద్రత, తప్పుడు సమాచారం, దుష్ప్రచారాన్ని కట్టడి చేసేందుకు వీలుగా తాము అనేక చర్యలు చేపడుతున్నట్టు ట్విటర్ తెలిపింది. ట్విటర్‌ను వాడుతున్న పదిమందిలో తొమ్మిది మంది నవంబర్ 3 అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేయటానికి సిద్ధంగా ఉండగా.. మిగిలిన వారిలో సగానికి పైగా ఎన్నికల సమాచారం, 2020 ఎన్నికల్లో ఓటు వేసే విధానానికి సంబంధించిన సమాచారం లభించలేదని తెలిపినట్లు ట్విటర్ వివరించింది.

## భారతీయ బాలికకు ఐరాస గౌరవ పదవి



**సూరత్:** భారత్‌కు చెందిన ఓ 17 ఏళ్ల బాలిక ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమానికి ప్రాంతీయ రాయబారిగా ఎంపికయ్యారు. పర్యావరణ పరిరక్షణ అంటే ప్రాణం పెట్టే ఖుషీ చిందాలియా అనే ఈ బాలిక.. 'టుంజా ఎకో జనరేషన్' అనే ఈ కార్యక్రమ రాయబారిగా ఫిబ్రవరి 2021 వరకు ఈ గౌరవ పదవిలో ఉంటారు.

**ఆ పచ్చదనం ఇక లేదు..**

పర్యావరణ ప్రేమ, దానికి నష్టం కలిగిస్తే తలెత్తే పరిణామాల పట్ల అవగాహనే తనకు ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టిందని సూరత్‌కు చెందిన ఖుషీ వివరించింది. తమ ఊరు కాంక్రీట్ అరణ్యంగా మారిపోవడాన్ని చూసి తనకు పర్యావరణాన్ని పరిరక్షించాలనే ప్రేరణ లభించిందని ఆ బాలిక తెలిపింది. "కొన్ని సంవత్సరాల క్రితం నేను మా ఊరికి వచ్చినపుడు మా ఇంటి దగ్గరున్న ఓ సపోటా చెట్టు నాకు స్నేహితురాలైంది. దాని మీద లెక్కలేనన్ని పక్షులుండేవి. నిజానికి ఆ ప్రాంతమంతా హరితమయమై ఉండేది. కానీ నేను పెరిగి పెద్ద అయ్యే క్రమంలో ఆ పచ్చదనమంతా మాయమై, మా ఊరు ఓ కాంక్రీట్ అడవిగా మారిపోయింది. నేను చూసి, ఆనందించిన పచ్చదనాన్ని నా చెల్లి ఎప్పటికీ చూడలేదని తెలిసి చాలా బాధ కలిగింది." అని ఖుషీ వెల్లడించింది. ఈ విధంగా జరగడానికి కారణమేమిటి, దీని నివారణకు ఏం చేయాలనే ఆలోచనలోనే తాను మునిగి ఉండేది. వస్త్ర వ్యాపారి బసంత్ చిందాలియా, బనితాల కూతురైన ఖుషీ కరోనా కాలంలో కూడా తనకు ఇష్టమైన పర్యావరణంపైనే పూర్తి సమయాన్ని కేటాయించింది. "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా.. పర్యావరణం పట్ల సరైన స్పృహ కలిగిఉండేలా నా పిల్లలను నేను తీర్చి దిద్దాను. ఖుషీకి ఇంత పెద్ద అంతర్జాతీయ అవకాశం వచ్చినందుకు నాకు చాలా గర్వంగా ఉంది." అని ఆమె తల్లి బినీతా చెప్పారు. ఈ గౌరవ నియామకంతో ఖుషీకి పర్యావరణ ప్రాముఖ్యం, పరిరక్షణ, ఇందుకు భారత్ సహకారం గురించి ప్రపంచానికి అవగాహన కల్పించేందుకు ఓ వేదిక లభిస్తుంది. అంతేకాకుండా ఈ అంశాలపై ఇతర ప్రపంచ స్థాయి రాయబారులతో చర్చించేందుకు కూడా వీలు కలుగుతుంది. కాగా, యునెస్కో ప్రచురించనున్న 'ఇయర్ 1 ఏసీ (ఆఫ్టర్ కరోనా వైరస్): ఎస్సేస్ బై 100 యంగ్ ఇండియన్స్' (కరోనా వైరస్ తర్వాత మొదటి సంవత్సరం: 100 భారతీయ యువత వ్యాసాలు) అనే పుస్తకంలో ఖుషీ వ్యాసం చోటుచేసుకోనుంది.

## రైతులను కాంగ్రెస్ తప్పుదోవ పట్టిస్తోంది: తోమర్



**దిల్లీ:** పార్లమెంట్ ఆమోదం పొందిన వ్యవసాయ బిల్లులపై దేశవ్యాప్తంగా రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. వారికి మద్దతుగా కాంగ్రెస్ గురువారం నుంచి దేశ వ్యాప్తంగా రెండు నెలల కాలానికి సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఆ బిల్లులను రైతు వ్యతిరేక, పేదల వ్యతిరేక బిల్లులుగా అభివర్ణిస్తూ కేంద్రం చర్యలను విమర్శించింది. ప్రస్తుతం ఆ బిల్లుల చట్టాలుగా మారడానికి రాష్ట్రపతి ఆమోదం మాత్రమే మిగిలి ఉంది. ఈ క్రమంలో పంజాబ్ వ్యాప్తంగా రైతులు కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేతృత్వంలో ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు రైలు రోకో నిర్వహిస్తున్నారు. కాగా, రైతులను కాంగ్రెస్ తప్పుదోవ పట్టిస్తోందంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..'తాజాగా కేంద్రం తీసుకొచ్చిన వ్యవసాయ బిల్లులు రైతులను వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ(ఏపీఎంసీ) సంకెళ్ల నుంచి విముక్తి చేయడంతో పాటు, విత్తిన సమయంలోనే వారికి పంట ధరపై హామీ ఇస్తాయి. ఈ బిల్లులను అమలు చేయనివ్వమని నేను రైతులను అభ్యర్థిస్తున్నాను. ఇవి కచ్చితంగా మీ జీవితాల్లో మార్పు తీసుకు వస్తాయి. ఈ కొత్త బిల్లుల వల్ల రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే ఏపీఎంసీలు మూతపడవు. కేంద్రం అలా చేయాలని కూడా అనుకోవడం లేదు. బయట వాణిజ్య ప్రాంతాల నుంచి ఆ మార్కెట్లకు పన్ను నుంచి విముక్తి లభించడం, రైతులు ఎక్కడ కావాలంటే అక్కడ ఉత్పత్తులను అమ్ముకునే సౌలభ్యాన్ని కల్పించడమే వాటి ఉద్దేశం. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి బిల్లులను తీసుకురాలేవు. వారి స్వలాభం కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. మన్మోహన్ సింగ్, అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్ ఈ సంస్కరణలు తీసుకురావాలని ప్రయత్నించారు. కానీ కొందరు వ్యక్తుల నుంచి వచ్చిన ఒత్తిడి వల్ల యూపీఏ ప్రభుత్వం ధైర్యం చేయలేకపోయింది' అంటూ విపక్షాలపై విరుచుకుపడ్డారు.

## అసోంలో ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ విజృంభణ



**గువహటి:** దేశంలోఒకవైపు కరోనా ఉధృతి కొనసాగుతుండగానే ప్రాణాంతక ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ (ఏఎస్ఎఫ్) అసోంను వణికిస్తోంది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. ఈ వ్యాధి విజృంభణను అడ్డుకునే చర్యల్లో భాగంగా ప్రభావిత ప్రాంతాల్లోని 12 వేల పందులను చంపేయాలని ముఖ్యమంత్రి శర్బానంద సోనోవాల్ ప్రభుత్వం బుధవారం (నిన్న) ఆదేశించారు. అంతేకాదు వాటి యజమానులకు తగిన విధంగా పరిహారం చెల్లించాలని అధికారులను కోరారు. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశంలోని వివిధ ప్రాంతాలకు వీటిని సరఫరాను నిలిపివేశారు. పశుసంవర్ధక, పశువైద్య శాఖ సీనియర్ సమాచారం ప్రకారం రాష్ట్రంలోని ఇప్పటివరకు 14 జిల్లాల్లో 18 వేలకు పైగా పందులు మృత్యువాత పడ్డాయి. దీంతో సంబంధిత అధికారులతో సమావేశమైన సీఎం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, నిపుణుల అభిప్రాయం మేరకు బాధిత జిల్లాల్లో వరాహాలను వధించాలనే నిర్ణయం తీసుకున్నారు. దసరా ఉత్సవాలకు ముందే ఈ పని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగు త్వరితగతిన శానిటైజేషన్ కార్యక్రమాలు చేపట్టాలని పశుసంవర్ధక, పశువైద్య విభాగాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఫాంలలో సర్వే నిర్వహించాలని, ఆరోగ్యకరమైన జంతువులకు ఈ వ్యాధి సంక్రమించకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులు సీఎం అదేశించారు. ప్రభుత్వ ఆదేశాలతో14 జిల్లాల్లోని 30 బాధిత కేంద్రాల్లో కిలోమీటర్ పరిధిలో వరాహాలను సంహరించేందుకు నిర్ణయించామని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వెంటనే డ్రైవ్ ప్రారంభించనున్నట్టు చెప్పారు. అలాగే సంబంధిత పరిహారాన్నిఆయా యజమానుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటికే మొదటి విడత నిధిని కేంద్రం విడుదల చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగా 2019 జనాభా లెక్కల ప్రకారం, రాష్ట్రంలో వీటి సంఖ్య 21 లక్షలుగా ఉంది.

## 24 గంటల్లో 86వేల కేసులు, 1129 మరణాలు! భారత్‌లో 57లక్షలు దాటిన కరోనా కేసులు



**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ ఉద్ధృతి కొనసాగుతూనే ఉంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 11,56,569 కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వీటిలో 86,507 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దీంతో గురువారం నాటికి దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 57,32,518కు చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. వీరిలో ఇప్పటికే 46లక్షల 74వేల మంది కోలుకోగా, మరో 9లక్షల 66వేల యాక్టివ్ కేసులు ఉన్నాయి. నిన్న మరో 86వేల మంది కరోనా రోగులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. ఇక దేశవ్యాప్తంగా కరోనా సోకి మరణిస్తున్న వారిసంఖ్య పెరుగుతూనే ఉంది. నిత్యం దాదాపు వెయ్యి మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. నిన్న మరో 1129 మంది కరోనా రోగులు మృత్యువాతపడ్డారు. దీంతో ఇప్పటివరకు కరోనా సోకి మృతిచెందిన వారిసంఖ్య 91,149కు చేరింది. అయితే, కరోనా సోకి ప్రాణాలు కోల్పోతున్న వారిలో దాదాపు 70శాతానికి పైగా ఇతర ఆరోగ్యసమస్యలు ఉన్నవారేనని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టంచేస్తోంది. ప్రస్తుతం రోజువారీగా నమోదవుతున్న కేసుల కంటే రికవరీ సంఖ్య ఎక్కువగా ఉండడం ఊరట కలిగించే విషయం. దేశవ్యాప్తంగా కరోనా బాధితుల రికవరీ రేటు 81.55శాతం ఉండగా, మరణాల రేటు 1.59శాతంగా ఉంది.

## కొవిడ్‌తో ఆస్పత్రిలో చేరిన మనీశ్ సిసోడియా!



**దిల్లీ:** గత వారం కరోనా వైరస్ బారిన పడిన దిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బుధవారం వ్యాధి లక్షణాలతో ఆస్పత్రిలో చేరారు. జ్వరం, శ్వాస సంబంధిత ఇబ్బందులతో ఆయన దిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాశ్ ఆస్పత్రిలో చేరినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్ 14న మనీష్ కొవిడ్ బారిన పడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తన అధికారిక నివాసంలోనే క్వారంటైన్‌లో ఉన్నారు. కొవిడ్ పాజిటివ్‌గా నిర్దారణ అయిన అనంతరం ఆయన ట్విటర్ వేదికగా స్పందించిన మనీశ్.. తనకు చిన్నపాటి జ్వరం ఉందని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటున్నట్లు తెలిపారు. ఇతరత్రా ఇబ్బందులు ఏం లేవని చెప్పారు. ప్రజల దీవెనలతో తప్పకుండా కొద్దిరోజుల్లో విధుల్లో చేరుతానని కూడా ట్వీట్‌లో వెల్లడించారు. కాగా గడిచిన 24 గంటల్లో దిల్లీలో 3వేలకు పైగా కేసులు నమోదు కాగా.. 37 మంది మరణించారు. ప్రస్తుతం దిల్లీలో 31వేల యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇప్పటివరకు దిల్లీలో కొవిడ్ కారణంగా 5వేల మంది మరణించారు.

## ఈ రాజ్యసభ సమావేశాలకో రికార్డు..!



**దిల్లీ:** కరోనా నేపథ్యంలో ఈ సారి జరిగిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఓ అరుదైన రికార్డు రాజ్యసభ సొంతమైంది. ఇప్పటివరకు అత్యల్ప కాలం జరిగిన సభల్లో ఒకటిగా నమోదైంది. ఈ నెల 14న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగా.. బుధవారం (22న) సభ నిరవధికంగా వాయిదా పడింది. వాస్తవానికి అక్టోబర్ 1 వరకు జరగాల్సి ఉండగా.. కరోనా నేపథ్యంలో 8 రోజుల ముందుగానే సమావేశాలను ముగించారు. కేవలం 10 సిట్టింగులు మాత్రమే జరిగాయి. మొత్తం 25 బిల్లులు ఈ సమావేశాల్లో ఆమోదం పొందాయి. దీంతో అత్యల్ప సమయం పాటు కొనసాగిన రెండో రాజ్యసభ వర్షాకాల సమావేశాలుగా ఇవి రికార్డులెక్కాయి. మొత్తంగా చూస్తేమాత్రం.. మూడో అత్యల్ప సమావేశంగా గుర్తింపు పొందినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటివరకూ జరిగిన మొత్తం 252 పార్లమెంటు సమావేశాల్లో 89వ సెషన్? (1974) 40 సిట్టింగ్‌లతో అతిపెద్ద వర్షాకాల సమావేశాలుగా రికార్డుల్లో నిలిచినట్లు రాజ్యసభ సచివాలయం వెల్లడించింది. 1979 ఆగస్టు 20న జరిగిన 111వ సెషన్ కేవలం ఒక్క సిట్టింగ్‌తోనే ముగిసింది. ఇక 1952 నుంచి ఇప్పటివరకూ నిర్వహించిన మొత్తంంగా 69 వర్షాకాల సమావేశాలు జరగ్గా.. అతి తక్కువ సిట్టింగ్‌లు జరిగిన వాటిల్లో ప్రస్తుత సమావేశాలు రెండో స్థానంలో నిలిచాయి. 1979 జూలైలో నిర్వహించిన 110వ సెషన్?, 1999 అక్టోబర్‌లో నిర్వహించిన 187వ సమావేశాలు కేవలం 6 సిట్టింగ్‌లతోనే ముగిశాయి.

## భారత్ విమానాలపై సౌదీ నిషేధం..



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో భారత్ నుంచి వచ్చే విమానాలపై కొంత కాలం నిషేధం విధించినట్లు సౌదీ అరేబియా పేర్కొంది. అయితే భారత్, బ్రెజిల్, అర్జెంటీనా దేశాలకు నిషేధం వర్తించనున్నట్లు సౌదీ అరేబియా జనరల్ అథారిటీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (జీఏసీఏ) బుధవారం సర్క్యులర్ విడుదల చేసింది. అయితే కరోనా ఉధృతి నేపథ్యంలో ఏయిర్‌లైన్స్, చార్టెడ్ విమానాలలో తాజా నిబంధనలు అమలు చేయనున్నాయి. ఈ నిషేధం ఎంత వరకు ఉంటుందో జీఎస్ఏ ప్రకటించలేదు. దేశంలో సౌదీ, యూఏఈకి భారీగా వలసలు వెళ్తుంటారు. సెప్టెంబర్ 4వ తేదీన విమానంలో ప్రయాణించిన ఇద్దరు విదేశీ ప్రయాణికులకు కరోనా పాజిటివ్ సోకింది. అయితే మే 6నుంచి వందేభారత్ మిషన్ ద్వారా కొన్ని అంతర్జాతయ విమానాలకు ఇరు దేశాలు(భారత్, సౌదీ) అనుమతిచ్చాయి. దేశంలో కరోనా కేసులు ఎక్కువగా ఉండడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు జీఏసీఏ పేర్కొంది. మరోవైపు గల్ఫ్ దేశాల కూడా భారత్‌కు విమానాలను నిలిపివేసే ఆలోచన చేస్తున్నట్లు ఓ అధికారి తెలిపారు. అయితే మెరుగైన వాణిజ్యం కోసం ఇరు దేశాల ప్రజలు విమాన రాకపోకలు నిషేధం త్వరగా ఎత్తివేయాలని ఆశిస్తున్నారు.

## తప్పు ఒప్పుకుంటున్నా, మాస్క్ పెట్టుకుంటా

### మధ్యప్రదేశ్ హెూంమంత్రి నారోత్తమ్ మిశ్రా



**ఇండోర్ :** 'నేను ఏ ప్రజా కార్యక్ర మంలోనూ మాస్క్ ధరించను. అందులో తప్పేముంది. నేను మాస్క్ వేసుకోనంతే..' అంటూ బుధవారం నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేసి విమర్శ లపాలైన మధ్యప్రదేశ్ హెూంమంత్రి నారోత్తమ్ మిశ్రా ఎట్టకేలకు తప్పు తెలుసుకున్నారు. తాను భవిష్యత్తులో ఆరోగ్య సూత్రాలను తప్పక పాటి స్తానని చెప్పారు. గురువారం ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. "నేను మాస్క్ ధరించకపోవటం అన్నది చట్టవిరుద్ధమే. అది ప్రధాన మంత్రి సెంటిమెంట్‌కు సంబంధించి కాదనుకుంటున్నాను. నేను నా తప్పును ఒప్పుకుంటున్నాను. అలా అన్నందుకు చింతిస్తున్నాను. నేను తప్పకుండా మాస్క్ ధరిస్తాను. అందరూ మాస్కులు ధరించి, భౌతిక దూరాన్ని పాటించాలని కోరుకుంటున్నాన"ని పేర్కొన్నారు. కాగా, బుధవారం మీడియా ప్రతినిధులు "మీరు మాస్క్ ఎందుకు పెట్టుకోలేదు?" అని అడగ్గా.. "నేను పెట్టుకోనంతే" అంటూ నారోత్తమ్ సమాధానమిచ్చారు. దీనిపై స్పందించిన మధ్యప్రదేశ్ కాంగ్రెస్ " హెూంమంత్రి మాస్క్ పెట్టుకోనంటున్నారు.. ఆయన లాగే ప్రధాన మంత్రి, ప్రజలు నియమాలను తుంగలో తొక్కి కరోనా సమయంలో వాళ్ల ఇష్టం వచ్చినట్లు చేస్తే ఏంటి పరిస్థితి?" అని ప్రశ్నించింది.

## నటుడు విజయ్‌కాంత్‌కు కరోనా



**చెన్నై :** తమిళ సినీ నటుడు, డీఎండీకే అధినేత విజయ్‌కాంత్ కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్టు తేలింది. దీంతో చెన్నైలోని మియోట్ ఇంటర్నేషనల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా మియోట్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ పృథ్వీ మోహన్‌దాస్ గురువారం విజయ్‌కాంత్ హెల్త్‌బులెటిన్ గురించి వివరించారు. 'విజయకాంత్‌కు తేలికపాటి కరోనా లక్షణాలు వచ్చాయని .. ఆసుపత్రిలోనే చికిత్స తీసుకుంటు న్నారు .ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, త్వరలోనే పూర్తిస్థాయిలో కోలుకుంటారు. కరోనా నుంచి కోలుకున్న తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేయనున్నాం 'అని తెలిపారు. కాగా అంతకుముందు విజయకాంత్‌కు కరోనా లక్షణాలు మాత్రమే ఉన్నాయని డీఎండీకే పార్టీ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. విజయ్‌కాంత్ సాధారణ చెకప్ కోసమని ఎప్పటిలాగే మియోట్ ఇంటర్నేషనల్ ఆసుపత్రికి వెళ్లగా.. కరోనా పరీక్షలు నిర్వహించారు.

## చైనా కంపెనీలతో బైడెన్ కుమారుడికి వ్యాపార సంబంధాలు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న వేళ డెమొక్రాట్ అభ్యర్థి జో బైడెన్ భారీ వివాదంలో చిక్కుకున్నారు. బైడెన్ అమెరికా వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నప్పుడు అతడి కుమారుడు హంటర్ బైడెన్ విదేశీ పౌరులతో ముఖ్యంగా చైనీయులతో అనుసరించిన వ్యాపార లావాదేవీలకు సంబందించిన ఒక నివేదికను సెనేట్ రిపబ్లికన్లు బుధవారం విడుదల చేశారు. 87 పేజీల ఈ మధ్యంతర నివేదికలో హంటర్ బైడెన్, డెవాన్ ఆర్చర్ చైనా ప్రభుత్వంతో బలమైన సంబంధాలు కలిగి ఉన్న చైనా పౌరులతో అనేక ఆర్థిక లావాదేవీలకు పాల్పడినట్లు వెల్లడిస్తుంది. వీరిలో ప్రధానంగా సీఈఎఫ్‌సీ చైనా ఎనర్జీ కో లిమిటెడ్ వ్యవస్థాపకుడు, దాని అనుబంధ సంస్థ చైనా ఎనర్జీ ఫండ్ కమిటీ(సీఈ ఫండ్) బోర్డు చైర్మన్ యే జియాన్మింగ్ ఉన్నాడు. అతడితో పాటు యే సహచరుడు, అతని కంపెనీల లావాదేవీల కేర్ టేకర్ గోంగ్వెన్ డాంగ్ కూడా ఉన్నట్లు నివేదిక తెలుపుతుంది. కమ్యూనిస్ట్ ప్రభుత్వంతో యే బలమైన, విస్తృతమైన సంబంధాలు కలిగి ఉన్నాడు. చైనా ఆర్మీతో కూడా అతడికి గతంలో సంబంధం ఉంది. అంతేకాక యే జియాన్మింగ్‌కు, జో బైడెన్ సోదరుడు జేమ్స్ బైడెన్‌తో ఆర్థిక సంబంధాలు ఉన్నాయి. బైడెన్ కుటుంబ సభ్యులకు, చైనీయులకు మధ్య ఆర్థిక లావాదేవీలు, కార్పొరేట్ కనెక్షన్‌లు ఉన్నాయని నివేదిక వెల్లడించింది. యే నుంచి హంటర్ బైడెన్ లక్షలు సంపాదించినట్లు నివేదిక తెలిపింది. హంటర్ బైడెన్, అతని కుటుంబం ప్రపంచవ్యాప్తంగా ఉన్న విదేశీ పౌరులు, విదేశీ ప్రభుత్వాలతో భారీ ఆర్థిక సంబంధాలు కలిగి ఉన్నారని నివేదిక పేర్కొంది. హంటర్ బైడెన్, ఆర్చర్ బురిస్మా కోసం పనిచేస్తున్న సమయంలో అవినీతిపరుడైన ఒలిగార్చ్ మైకోలా జ్లోచెవ్‌స్కీతో ఆర్థిక వ్యవహారాలు కొనసాగించారని నివేదిక తెలిపింది. బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న కాలంలో జో బైడెన్ ఉపాధ్యక్షుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ఆ కాలంలో హంటర్ బైడెన్, ఆర్చర్ యాజమాన్యంలోని సంస్థలు భారీ మొత్తంలో డబ్బు సంపాదించాయని నివేదిక పేర్కొన్నది. హంటర్ బైడెన్, అతని కుటుంబం గోంగ్వెన్ డాంగ్ వంటి ఇతర చైనా పౌరులతో కూడా సంబంధం కలిగి ఉంది. ఒక సందర్భంలో, గోంగ్వెన్ డాంగ్, హంటర్ బైడెన్ పేరిట జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసిన తరువాత హంటర్, జేమ్స్, సారా బైడెన్‌లు 100,000 డాలర్లు ఖర్చు చేశారు. హంటర్ బైడెన్ కూడా గోంగ్వెన్ సంస్థల నుంచి కొన్ని మిలియన్ డాలర్లను అందుకున్నట్లు నివేదిక తెలిపింది.

## లిఫ్ట్ డోర్లు మూసుకుపోవటంతో..




**ముంబై :** డోర్లు మూసుకుపోయిన లిఫ్ట్‌లోకి వరద నీరు చేరుకోవటంతో ఇద్దరు సెక్యూరిటీ గార్డులు మృతి చెందారు. ఈ సంఘటన ముంబైలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముంబై, కాలా పానీ జంక్షన్‌లోని నతానీ రెసిడెన్సీ బిల్డింగ్‌లో జీమీర్ సోహన్, శెహజాద్ మీమన్‌లు సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వారు ఉంటున్న బిల్డింగ్ బేస్‌మెంట్ ఫ్లోర్‌లో నీళ్లు చేరసాగాయి. అది తెలియని ఇద్దరూ వాటర్ ట్యాంక్ మోటర్ ఆన్ చేయటానికి బేస్‌మెంట్‌కు వెళ్లారు. మెల్లమెల్లగా వరద నీళ్లు బేస్‌మెంట్‌ను నింపటం గమనించి, వచ్చిన లిఫ్ట్‌లోనే వెనక్కు వెళ్లటానికి ప్రయత్నించారు. పై ఫ్లోర్‌కు వెళ్లటానికి లిఫ్ట్ నెంబర్లు నొక్కారు. అయితే డోర్లు క్లోజ్ అయ్యాయి కానీ, లిఫ్ట్ పైకి పోలేదు. ఎమర్జన్సీ అలారం మోగించారు. అలారం విన్న బిల్డింగ్‌లోని కొందరు అక్కడికి చేరుకుని వారిని బయటకు లాగే ప్రయత్నం చేసినప్పటికి, లాభం లేకపోయింది. ఆ వెంటనే వారు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాసక సిబ్బంది అక్కడికి చేరుకుని లిఫ్ట్‌ను కత్తిరించి ఇద్దర్నీ బయటకు తీశారు. అయితే అప్పటికే వరద నీటిలో మునిగిపోయిన ఆ ఇద్దరు ఊపిరాడక చనిపోయారు.




# వ్యవసాయ బిల్లులను ఉపసంహరించుకోవాలి

## ఆమ్ ఆద్మీ నిరసన



**సాలూరు, వార్తావళి, సెప్టెంబర్ 24 :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె. దయానంద్ డిమాండ్ చేసారు. వ్యవసాయ బిల్లులను వ్యతిరేకిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ గురువారం నాడు కలక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. పార్టీ సభ్యులంతా మూతికి నల్ల గుడ్డలు కట్టుకొని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ కేంద్రంలో నున్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేటు వ్యాపారస్తులకు, ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేలా, రైతులకు అన్యాయం చేసే వ్యవసాయ బిల్లులను తీసుకొచ్చిందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు, బ్యాంకు, రైల్వే లను ఒక్కొక్కటిగా ప్రైవేట్ పరం చేసిందని, ఇప్పుడు దేశంలో వ్యవసాయాన్నంతటిని కార్పొరేట్ల చేతిలో పెట్టేలా బిల్లులు తీసుకొచ్చిందని ఆరోపించారు. రైతులకు ఆదాయ భద్రత, ప్రజలకు ఆహర భద్రత కలిగించేలా స్వామినాధన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, తక్షణమే వ్యవసాయ బిల్లులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ దేశ వ్యాప్తంగా రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సీర రమేష్ కుమార్, జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు పి. షణ్ముఖరావు, వేముల సూర్య ప్రభ, యూత్ కన్వీనర్ రొబ్బా లోవరాజు, సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, .సురేష్, విశ్వేశ్వరావు, సైలాడ రమణ, కిలాని శ్రీను పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామల మృతి మిస్టరీ ఛేదించండి

## డి.ఐ.జి.కి వినతి నిచ్చిన భీశెట్టి



**ఎస్కోట, వార్తావళి, సెప్టెంబర్ 24 :** విశాఖపట్నం జిల్లా ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ మళ్ల శ్యామల మృతిచెంది నేటికి యాభై రోజులు పూర్తయినా ఇప్పటికీ పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించలేక. పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం రేంజ్ డి. ఐ.జి. ఎల్.కె.వి. రంగ రావు ని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు, గురువారం డి.ఐ.జీని కలసి వినతిపత్రం ఇచ్చిన అనంతరం భీశెట్టి మాట్లాడుతూ ఆగస్టు 4 వ తారీఖున డాక్టర్ మళ్ల శ్యామల కశింకోట మండలం తాళ్లపాలెం దగ్గర పోలవరం కాలువలో విగతజీవిగా పడి ఉందని డాక్టర్ మళ్ల శ్యామల మృతి చెందిన తీరు పై కుటుంబసభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కశింకోట పోలీసు నేటివరకు వాస్తవాలు చెప్పలేకపోయారని భీశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిశ చట్టంతో మహిళలకి 24 గంటల్లో న్యాయం జరుగుతుందని ప్రకటించారని డాక్టర్ శ్యామల కుటుంభంకి 50 రోజులైన వాస్తవాలు తెలియలేదని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ శ్యామల కుటుంబీకులకు న్యాయం చెయ్యాలని భీశెట్టి డిమాండ్ చేశారు..యువ డాక్టర్ ఊహించని రీతిలో మరణించినా రాష్ట్రంలోని డాక్టర్లు కనీసం స్పందించలేదని ఇది మంచి పరిణామాలు కావని చిన్న కుటుంభంలో పుట్టి ఎంతో కష్టపడి అప్తమాలజీ.చేసి గిరిజనులకి సేవలు అందిస్తున్న యువ డాక్టర్ ఇలా మరణించడం ఎంతో బాధగా ఉందని అన్నారు.త్వరలోనే వాస్తవాలు ప్రజలముందు పెడతామని డి.ఐ.జీ. హామీ ఇచ్చారని భీశెట్టి తెలిపారు.

# కోవిడ్ నిబంధనలతో పోలిసెట్ పరీక్ష

## జిల్లా రెవిన్యూ అధికారి ఎం. గణపతిరావు



**పూసపాటిరేగ, వార్తావళి, సెప్టెంబర్ 24 :** ఈ నెల 27 వ తేదీన నిర్వహించనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ను కోవిడ్ నిబందనలతో నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎం. గణపతి రావు అధికారులకు ఆదేశించారు. గురువారం పోలిసెట్ పరీక్ష ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలను చేసారు. పరీక్షను ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్ధులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి హాజరు కావలసి ఉంటుందని అన్నారు. ప్రతి కేంద్రం వద్ద ప్రతి అభ్యర్ధికి థర్మల్ స్కానర్ ద్వారా శరీర ఉష్ణోగ్రత ను పరీక్షించాలని, జ్వరం ఉన్న వారి వివరాలను వైద్య సిబ్బందికి తెలిజేయాలని అన్నారు. జ్వరం, కోవిడ్ ఉన్న అభ్యర్ధులకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద సానిటైజర్ తప్పక ఉంచాలని, ప్రతి ఒక్కరు మాస్క్ వినియోగించేలా చుడాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ టి సి జిల్లా మేనేజర్ ఎన్. బాపి రాజు, అదనపు వైద్యాధికారి డా. రవి కుమార్, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులు హాజరైనారు.

# కొడాలి నాని వ్యాఖ్యలకు నిరసనగా కలెక్టరేట్ వద్ద ధర్నా



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 24 :** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంత్రి కొడాలి నాని హిందూ సంస్కృతి పై, హిందూ దేవుళ్ళ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా బిజెపి శాఖ విజయనగరం కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీమతి రెడ్డి పావని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా శ్రీమతి రెడ్డి పావని మాట్లాడుతూ హిందూ సంస్కృతి పై నోరు పారేసుకుంటున్న మంత్రి కొడాలి నాని ని తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కొడాలి వెంకటేశ్వరరావు అలియాస్ నాని జన్మతః తన పేరులో వెంకటేశ్వరస్వామి అని పెట్టుకున్నా ఆ కలియుగ వెంకటేశ్వరస్వామి పట్ల ఏమాత్రం భక్తి, విశ్వాసం లేదని ఈ చర్యల ద్వారా నిరూపితమవుతున్నది. పదే పదే జరుగుతున్న ఇలాంటి సంఘటనలు ఇకనైనా ముగింపు పలకక పోతే హిందూ సమాజం తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. తిరుమలలో అన్యమతస్తులు చేసే డిక్లరేషన్ను రద్దు చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పై కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుసుమంచి సుబ్బారావు పుల్లెల శ్రీనివాస్ శివ ప్రసాద్ రెడ్డి అశోక్ , బగ్గాం రాజేష్, తీగల హరినాథ్, ఎం ఎస్ ఎన్ శర్మ సువారి సన్యాసిరావు ,మోహన్ రావు ,అప్పలచారి పాటు వివిధ మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# జగనన్న పచ్చతోరణంలో జిల్లాకు మొదటి స్థానం

## ఫలించిన కలెక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ కృషి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 24 :** విజయ నగరం జిల్లా విజయపరంపర కొనసాగుతోంది. జగనన్న పచ్చతోరణం కార్యక్రమం అమల్లో కూడా జిల్లాకు రాష్ట్రంలోనే మొదటి స్థానం లభించింది. హరిత విజయనగరం సాధనే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ చూపిస్తున్న వ్యక్తిగత శ్రద్ధ, ప్రజాప్రతినిధుల తోడ్పాటుతో రాష్ట్రంలోనే జిల్లాకు ఈ ప్రత్యేక గుర్తింపు లభించింది. హరితాంధ్ర సాధనే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిన జగనన్న పచ్చతోరణం కార్యక్రమం అమల్లో విజయనగరం జిల్లా గణనీమైన విజయాలను సాధించింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించకముందునుంచి కూడా జిల్లా కలెక్టర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించడం పైనే ప్రధానంగా దృష్టి సారించారు. పరిశుభ్రత, పచ్చదనం, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పలు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేశారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటలకే ప్రారంభమయ్యే హరిత విజయనగరం కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, తన చేతులతోనే వేలాదిగా మొక్కలను నాటారు. ప్రకృతి వనరుల పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు మన ఊరు-మన చెరువు పేరుతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వందలాది చెరువులను బాగుచేసి, వాటి గట్లపై మొక్కలను నాటారు. పదుల సంఖ్యలో పార్కులకు పునర్జీవం పోశారు. ఆక్సీజన్ పార్కుల పేరిట మినీ వనాలను రూపొందించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో జిల్లా అంతటా పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు రెండేళ్లనుంచీ ఒక ఉద్య మంలా సాగుతున్నాయి. ప్రతీ ప్రభుత్వ కార్యక్రమంలో మొక్కలు నాటే పనిని తప్పనిసరి చేశారు.

# ఫిట్ ఇండియా యాప్‌లో పేరు నమోదు చేసికోండి

## క్రీడాకారులకు జిల్లా ప్రజలకు చీఫ్ కోచ్ పిలుపు

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 24 :** దృఢభారత్ ఆవిష్కరనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిట్ ఇండియా ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టి...ఆరోగ్య భారత్ ఆవిష్కరణకు నాందీగా నిలిచారని... శ్రీకాకుళం జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి బి.శ్రీనివాస్ కుమార్ అన్నారు. గురువారం శ్రీకాకుళం నగరంలో కోడి రామ్మూర్తి స్టేడియం నుండి డే..అండ్..నైట్ కూడలి వరకు ఫిట్..ఇండియా.పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ ఆరోగ్యము పట్ల జాగ్రత్తులు తీసికుంటున్నారని..ఫిట్ నెస్ విలువ అందరూ గ్రహిస్తున్నారని అన్నారు.దేశాభివృద్ధి ఫిట్నెస్ పై ఆధారపడి ఉంటుందని చెప్పారు.2019 సెప్టెంబర్29 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఫిట్ ఇండియా ప్రోగ్రామ్ ను ప్రారంభించారని.. ఆనాటి నుండి దేశవ్యాప్తంగా700 జిల్లాల్లో ఫిట్ ఇండియా పై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని శ్రీనివాస్ కుమార్ చెప్పారు. అక్టోబర్ 2 వరకు గాంధీజయంతి వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.ప్రతీ ఒక్కరూ నిత్యం వాకింగ్.. జాగింగ్..యోగా..వంటివి చేయాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నరులు జి. ఇందిరాప్రసాద్,కూన వెంకట రమణ మూర్తి...స్టార్ వాకర్స్ క్లబ్ కో..ఆర్డినేటర్ ఎస్.జోగినైడు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు అర్జునరెడ్డి,కె.బుచ్చిబాబు, మాణిక్యాల ఉమామహేశ్వర రావు,మురళీ, సింహాచలం, రాజశేఖర్, మణి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి: జె.సి. వెంకటరావు



**జామి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** గ్రామాల్లో ఉపాధిహామీ మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్(ఆసరా, సంక్షేమం) జె.వెంక టరావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జామి, వేపాడ మండలాల్లో జె.సి. వెంకటరావు గురువారం పర్యటించారు. జామి మండలం భీమసింగిలో నిర్మాణంలో వున్న గ్రామ సచివాలయ భవనాన్ని డ్వామా పి.డి. నాగేశ్వరరావుతో కలసి పరిశీలించి, నిర్మాణ ప్రగతిపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. సిమెంటు సరఫరా సమస్యలు, చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జామి మండల తహశీల్దార్ కార్యాలయంలో జమాబందీ నిర్వహించి కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. రెవిన్యూ సంబంధ సమస్యలపై ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం వేపాడ మండలంలో పర్యటించారు. వేపాడ మండల కేంద్రంలో నిర్మాణంలో వున్న గ్రామ సచివాలయ భవనాన్ని, రైతుభరోసా కేంద్ర భవనాన్ని డ్వామా పి.డి., నాగేశ్వరరావు, జె.సి.వెంకటరావు కలసి పరిశీలించారు. వల్లంపూడి, అతవ గ్రామాల్లో రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్, గ్రామ సచివాలయాల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తంచేశారు.

# జగనన్న పచ్చతోరణంకు అత్యంత ప్రాధాన్యం

## తక్కువ మొక్కలు నాటిన శాఖాధికారులపై కలెక్టర్ ఆగ్రహం



**కొత్తవలస, వార్తావళి, సెప్టెంబర్ 24 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న పచ్చతోరణంకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ డా. హరి జవహర్ లాల్ పేర్కొన్నారు. ఈ పథకం అమలులో రాష్ట్రం లో జిల్లా ప్రధమ స్థానం లో నిలిచిందని, అయతే కొన్ని శాఖలు కనీస లక్ష్యాలను కూడా చేరుకోలేదని వారి పై ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తక్కువ మొక్కలు వేసిన శాఖాధికారులతో సమావేశం నిర్వహించి వారికి లక్ష్యాలను చేరుకోనేందుకు వివరణ కోరారు. ఈ నెల 19 న అధికారుల వాట్సప్ గ్రూప్ లో అధికారులందరికీ తమ లక్ష్యాలను సాధించేలే మొక్కలు నాటాలని సందేశం పంపడం జరిగిందని , అయితే కొన్ని శాఖలు మాత్రమే స్పందించి బాధ్యత గా పని చేసి మొక్కలు నాటడం వల్లనే రాష్ట్రం లో మొదటి స్థానం లో నిలిచామని అన్నారు. స్పందించిన వారిలో బి.సి సంక్షేమం, మార్కెటింగ్ ఎ.డి., సోషల్ ఫారెస్ట్రీ , పొల్యూషన్ కంట్రోల్ శాఖ, మున్సిపాలిటీ లు ఉన్నాయన్నారు. తక్కువ సాధించిన వారిలో వైద్య ఆరోగ్యం, వ్యవసాయ, గనులు, భూగర్భం, పరిశ్రమలు, హౌసింగ్ తదితర శాఖలు ఉన్నాయన్నారు. మొక్కలు నాటిన వారు కూడా పోర్టల్ నందు అప్ లోడ్ చేయకపోవడం వలన వెనుకబడి ఉన్నారని అన్నారు. వెంటనే అప్ లోడ్ చేయాలని, ఈ వర్షా కాలం లోనే మొక్కలు బతుకుతాయని, ప్రతి శాఖా తన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించడం జరుగుతుందని, వెనకబడిన వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న మొదటి స్థానాన్ని నిలబెట్టుకోవడానికి ప్రతి అధికారి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సామజిక అటవీ అధికారి జానకి రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రమణ కుమారి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఆశా దేవి, హౌసింగ్ పి.డి. రమణ మూర్తి, గనుల శాఖ ఎ.డి. విజయ లక్ష్మి తదితరులు హాజరైనారు.

# ఫిట్ ఇండియా రన్ కార్యక్రమం

**నర్సీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 24 :** దేశ ప్రధాని నరేంద్రమోదీ అందరి ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా ఫిట్ ఇండియా రన్ ను కేంద్రం నుండి నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం నర్సీపట్నం క్రీడా వికాస కేంద్రం నుండి 60మందికి శివపురం ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర నుండి 5కిలో మీటర్ల రన్‌ను చేశారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ సూర్యారావు ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఫిట్‌గా ఉండాలనే ప్రభుత్వం ఇటువంటి ప్రోగ్రాం నిర్వహిస్తుందని తెలిపారు. దీనిని అన్ని క్రీడా సంఘాలు పీడీలు, వాకర్స్, క్లబ్, ఇతర స్వచ్ఛంధ సంస్థలు, ఉద్యోగస్థులు, వ్యాపారులు, పిల్లలు పెద్దలు అందరూ కూడా సామాజిక దూరం పాటిస్తూ రన్ చేయాలన్నారు.



# ఐదో రోజు ఉదయం పరీక్షకు 62.53 శాతం హాజరు

**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 24 :** గ్రామ వార్డు సచివాలయ రాతపరీక్షల్లో భాగంగా ఐదోరోజు గురువారం ఉదయం జరిగిన రాతపరీక్షకు 62.53 శాతం అభ్యర్థులు హాజరయ్యారు. వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ సెక్రటరీ పోస్టుకు ఐదోరోజు ఉదయం రాతపరీక్ష ఎం.ఆర్.ఆటానమస్ కళాశాల కేంద్రంలో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 403 మంది అభ్యర్ధులు హాజరు కావలసి వుండగా 252 మంది హాజరయ్యారు. 151 మంది గైర్హాజరయినట్టు జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. టి.వెంకటేశ్వరరావు తెలిపారు. కోవిడ్ లక్షణాలు గల వారెవ్వరూ పరీక్షకు హాజరు కాలేదని పేర్కొన్నారు.

# నకిలీ ఆధార్ కార్డుల ముఠా గుట్టు రట్టు

**చీపురుపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** విజయనగరం జిల్లా చీపురుపల్లిలో బీఎస్ఎన్ఎల్ ఆఫీసులో నకిలీ ఆధార్ కార్డుల ముఠా గుట్టును రట్టు చేసిన పోలీసులు. నకిలీ ఆధార్ కార్డుల విషయంపై.. ఎమ్మార్వో ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందేందుకు ఆధార్? కార్డులో ఉన్న వయస్సును మార్పిడి చేస్తున్నట్లు గుర్తించినట్లు పోలీసులు వివరించారు. ఆధార్? కార్డులో మోసాలకు పాల్పడుతున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన నలుగురిని అరెస్టు చేసినట్లు వివరించారు. వయస్సు మార్చటం కోసం ఒక్కొక్కరి నుంచి 3 వేల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు.



ఎస్సీ మరియు ఎస్టీ కేసుల నమోదుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులతో ఆంధ్ర ప్రదేశ్ అడిషనల్ డీజీపి సిఐడి పి.వి.సునీల్ కుమార్ రివ్యూ సమావేశం జూమ్ యాప్ ద్వారా నిర్వహించగా, ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి, ఈ వీ డియో కాన్ఫరెన్స్ హాజరయ్యారు.

\- వార్తావళి, సాలూరు



విజయనగరం పట్టణం దాసన్నపేట లోగల దేవాలయంలో దుండగులు దొంగతనం చేసేందుకు ప్రయత్నించగా, సంఘటనా స్థలాన్ని విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి, ఐపీఎస్ సెప్టెంబర్ 24న సందర్శించి, చోరీ యత్నానికి జరిగిన తీరును పరిశీలించి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.

\- వార్తావళి, పార్వతీపురం

# స్మశాన వాటికకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలి



**విజయనగరం రూరల్, వార్తావళి, సెప్టెంబర్ 24 :** మండలంలోనిద్వారపూడి గ్రామంలో హరిజన వీధి స్మశాన వాటిక మీదుగా జె.ఎన్. టి యు.కు రోడ్డు వేయడం వల్ల ఎస్.సికాలనీ వాసులు ఇబ్బందులు పడతారని ద్వారపూడి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గురువారం ఎమ్.పి.డి.ఓ చైన్లు కి వినతిపత్రం అందించారు. స్మశాన వాటికకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తాడి కిషోర్, తాడి అప్పలరాజు, ఎజ్జల పైడి రాజు,వజ్రగడ రాజు,వజ్రగడ ఆనంద్,జామి రాజు,ఎజ్జల రాజు, బెల్లాన రవి కుమార్,దేబారికి వెంకట రమణ, దేబారికి చిరంజీవి,జామి ప్రసాద్, కుమార స్వామి,కొండల రామకృష్ణ, కల్యాణ్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అంతపుర కుతంత్రాలు

కరోనాను అయినా సరే క్యాష్ చేసుకుంటారు, కన్నీళ్లతో బ్యాలెట్లు నింపుకుంటారు. మన దేశభక్తినీ సొమ్ము చేసుకుంటారు. బేషరతు నమ్మకం కంటె అనుమానమే మంచిది. ప్రతిదాన్నీ శంకించమన్నాడు బుద్ధుడు. చైనా వాడి దాష్టీకం వల్లనే గల్వాన్ సమస్య వచ్చిపడినా, బిహార్ రెజిమెంట్‌కు కలిగిన నష్టం, రాజకీయవాదులకు బిహార్ ఎన్నికల్లో లాభం కాకుండా ఉంటుందా? అర్జెంటుగా టీకాను ఆవిష్కరించాలనే అసంబద్ధపు ఆత్రుత వెనుక, రెండు రాష్ట్రాల ఎన్నికల ముందుచూపు లేదంటారా? వినండి, ఈ ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధోలోకంలో మాత్రమే వినిపించేవి ఇప్పుడు ఉపరితలంలో కూడా ప్రతిధ్వనిస్తున్నాయి. అందుకే, గమనించాలి. ఏ కదలిక ఎటు దారితీసేదో కనిపెట్టాలి. దాచిపెట్టిన వ్యూహాన్ని, చేయబోయే ద్రోహాన్ని విప్పి చెప్పాలి. అలనాడు ఇందిరాగాంధీ పరిపాలన చేస్తూ ఉండిన రోజుల్లో, అత్యవసర పరిస్థితి అలియాస్ అనుశాసన పర్వం అలియాస్ చీకటిరోజులు ఇంకా మూలమలుపులో నిరీక్షిస్తున్న సమయంలో, రైల్వే మంత్రిగా ఉండిన లలిత్ నారాయణ్ మిశ్రా ఒక బాంబు పేలుడులో చనిపోయాడు. అలవాటుగా ఇందిరాగాంధీ ఆ హత్య వెనుక 'విదేశీ హస్తం' ఉన్నదని ఆరోపించారు. విదేశీహస్తం అంటే సిఐఎ ప్రమేయం అన్న మాట. క్షేత్రస్థాయిలో హత్యకు కారకులుగా 'ఆనంద్‌మార్గ్' సంస్థకు చెందిన కొందరు వ్యక్తులపై అభియోగం మోపారు. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో, భారతదేశం అలీనవాదంతో ఉన్నట్టు కనిపించినా, భూభౌగోళిక రాజకీయాలలో సోవియట్ యూనియన్ పక్షానే ఉండేది. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి చర్యలతో ప్రగతిశీల ప్రధానిగా పేరుతెచ్చుకున్న ఇందిరాగాంధీ, కొద్దికాలానికే పెద్ద ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ ఉద్యమాన్ని, దానికి నాయకత్వం వహించిన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ను కూడా ఇందిర వర్గీయులు సిఐఎ ఏజెంట్లుగా ఆరోపించేవారు. అటువంటప్పుడు, ఇందిర మంత్రివర్గ సహచరుడు హత్యకు గురి అయితే, దాన్ని సిఐఎ కుట్ర అని నిందించడంలో ఆశ్చర్యం ఏముంది? ప్రభుత్వం ఏమి చెప్పినా, పాలకులు, వారి ప్రత్యర్థులు ఏమి ఆరోపణలు చేసుకున్నా, పత్రికలలో ఏయే అధికార, అనధికార కథనాలు వెల్లువెత్తినా, ప్రజలు ముఖ్యంగా రాజకీయ పరిణామాలను, నేతల స్వభావాలను గమనిస్తున్న ప్రజలుతమలో తాము, తమకు తోచిన నిర్ధారణలు లేదా ఆరోపణలు చేసుకుంటారు. వాటిని వదంతులు అనవచ్చు, గుసగుసలు అనవచ్చు, లేదా అధోజగత్ వ్యాఖ్యానాలు అనవచ్చు. వాటికి ప్రధానస్రవంతి ప్రసార, ప్రచార సాధనాలలో స్థలం దొరకకపోయినా, ప్రజల వ్యవహారంలో, రచ్చబండ ముచ్చట్లలో మాత్రం చోటు దొరుకుతుంది. ఎల్.ఎన్. మిశ్రా ఇందిర విషయంలో అవిధేయంగా ఉండడం మొదలుపెట్టారని, ఆ దూరమే హత్యకు కారణమై ఉంటుందని జనం అనుకునే వారు. ఇందిరే హత్య చేయించిందని అనుకున్నంత మాత్రాన అదే నిజం కాకపోవచ్చు. ఇందిర స్వభావం గురించి, ఆ నాటి రోజులలో రాజకీయ నడవడిలో ఇమిడి ఉన్న ప్రమాదాల గురించి ప్రజల అవగాహనను మాత్రమే ఆ గుసగుస తెలియజేస్తుంది. నిజానికి ఆరోజులలో అమెరికా, రష్యా రాజకీయాలకు భారత్ కూడా వేదికగా ఉండింది. కెజిబిలో రహస్యపత్రాలను భద్రపరచే ఉద్యోగం చేసిన మిత్రోఖిన్ అనే అతను, తనకు తారసపడిన ఆసక్తికరమైన సమాచారాన్ని నోట్స్ రూ పంలో రాసుకునేవాడు. సోవియట్ యూనియన్ పతనానంతరం, 1992లో అతను దేశం విడిచి వెళ్లిపోయి, ఆ నోట్స్‌ను మిత్రోఖిన్ ఆర్కైవ్స్ పేరుతో ప్రచురించాడు. అందులో ఆయన ఇందిరాగాంధీ, ఎల్ఎన్ మిశ్రా ఇద్దరూ కెజిబి నుంచి ముడుపులు తీసుకున్నవారేనని పేర్కొన్నాడు. నిజం దేవుడికే తెలియాలి. ఇందిర దేశం కోసం రష్యా వైపున్నారా, రష్యా వైపు ఉండడానికి భారత్‌లో పనిచేశారా అన్న సందేహాన్ని ఆ సమాచారం కలిగిస్తుంది. మరి మిశ్రాని అమెరికాయే చంపించిందా? అట్లాగే, తాష్కెంట్‌లో లాల్ బహదూర్ శాస్త్రి మరణం ఎట్లా జరిగిందన్న కుతూహలం అపరిష్కృతంగానే ఉండిపోయింది. రష్యా వాళ్లు చేయించారని, లేదు, శాస్త్రి మరణంతో లబ్ధిపొందిన అనంతర ప్రధాని ప్రమేయం కూడా అందులో ఉన్నదని వదంతుల వంటి అచారిత్రక కథనాలు వింటుంటాము. అందులో ఆయా శక్తులు అట్లాగే వ్యవహరించకపోయినా, శాస్త్రిది సహజమరణమే అయినాప్రజలు ఆ సంఘటన లోని వివిధ పక్షాల ప్రయోజనాల గురించి వేసుకునే అంచనాలు అటువంటి కథనాలలో ప్రతిఫలిస్తాయి. విమానప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించినప్పుడు, ప్రమాదస్థలిని దర్శించిన ఇందిరాగాంధీ అక్కడ నేల మీద పడి ఉన్న తాళపు చెవుల వంటి వస్తువేదో తీసుకున్నారు. దానిపై కూడా అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. ఎమర్జెన్సీ కాలంలో సంజయ్ చర్యల కారణంగా, ఇందిర ఓటమిని, కష్టాలను ఎదుర్కొన్నారు. మూడేళ్ల తరువాత తిరిగి అధికారానికి వచ్చిన వెంటనే విమానప్రమాదం జరిగింది. రాజమహళ్లలో కుట్రల గురించి, అంతపుర కుతంత్రాల గురించి కథలు కథలు చెప్పుకోవడం ప్రజాసంప్రదాయం.

## సెప్టెంబర్ 25 ఉన్నవ లక్ష్మీనారాయణ వర్ధంతి

**1916 : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భాజపా హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ జననం (మ.1968).**

**1939 : ఒక భారతీయ నటుడు, మరియు హిందీ చలనచిత్ర రంగంలో చిత్ర సంపాదకుడు, నిర్మాత మరియు దర్శకుడు ఫిరోజ్ ఖాన్ జననం (మ.2009).**

**1948 : భౌతిక శాస్త్ర ఆచార్యుడు, వేదాలను కంప్యూటరీకరించిన శాస్త్రవేత్త రేమెళ్ళ అవధానులు జననం.**

**1948 : ప్రసిద్ధిచెందిన గుండె వ్యాధి నిపుణుడు భూపతిరాజు సోమరాజు జననం.**

**1958 : గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్యయోధుడుగా, తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా విశేషమైన కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీనారాయణ మరణం (జ.1877).**

**1962 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు రాజు కులకర్ణి జననం.**

**1985 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు చెలికాని రామారావు మరణం (జ.1901).**

ఉన్నవ లక్ష్మీనారాయణ (డిసెంబరు 4, 1877 – సెప్టెంబరు 25, 1958) గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్యయోధుడుగా, తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా విశేషమైన కీర్తి పొంది, సాహిత్యం ద్వారా హరిజనోద్ధరణకు కృషి చేసిన ప్రముఖ న్యాయవాది. ఆయన నవల మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక ముఖ్యమైన ఘట్టం. గుంటూరులో ఆయన స్థాపించిన శ్రీ శారదా నికేతన్ స్త్రీ విద్యను ప్రోత్సహించడంలో మంచి కృషి చేసింది. ఉన్నవ లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూరుపాడు గ్రామంలో 1877 డిసెంబరు 4వ తేదీన శ్రీరాములు, శేషమ్మ దంపతులకు జన్మించాడు. తండ్రి శ్రీరాములు అచలయోగం అనే కుండలినీ విద్యను సాధన చేసేవాడు.



కులతత్వమంటే విశ్వాసముండేది కాదు. ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. 1897లో గుంటూరులో మెట్రిక్యులేషన్ చదివాడు. 1906లో రాజమండ్రి ఉపాధ్యాయ శిక్షాణా కళాశాలలో శిక్షణ పొందాడు. 1916లో బర్లాండ్, డబ్లిన్ ?లలో బారిష్టర్ చదువు సాధించాడు. 1892లోనే లక్ష్మీబాయమ్మతో వివాహం జరిగింది. లక్ష్మీనారాయణ 1900లో గుంటూరులో ఉపాధ్యాయ వృత్తి నిర్వహించాడు. 1903లో అక్కడే న్యాయవాద వృత్తిని చేపట్టాడు. 1908లో ర్యాలీ కంపెనీలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు. 1917 లో మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశాడు. 1923 లో కాంగ్రెసు స్వరాజ్య పార్టీలో చేరాడు. అలాగే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శులు ఇద్దరులో ఒకడుగా ఎన్నికయ్యాడు. పల్నాడు పుల్లరి సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1931లో ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో చేరినందుకు, 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో చేరినందుకు జైలు శిక్ష అనుభవించాడు. ఉన్నవ ఎన్నో రకాల సంస్థలను స్థాపించి తన అపారమైన సేవలను అందించాడు. 1900 లో గుంటూరులో యంగ్?మెన్స్ లిటరరీ అసోసియేషన్?ను స్థాపించాడు. 1902లో అక్కడే వితంతు శరణాలయాన్ని స్థాపించాడు. వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపిం చాడు. వీరేశలింగం స్థాపించిన వితంతు శరణాలయాన్ని 1906 లోను, పూనాలోని కార్వే మహిళా విద్యాలయాన్ని, 1912 లోను సందర్శించాడు. 1913 లో జొన్నవిత్తుల గురునాథంతో కలసి విశాలాంధ్ర పటం తయారుచేశాడు. రాయవేలూరు జైలు నుంచి విడుదల అయిన తర్వాత 1922లో గుంటూరులో శారదానికేతన్?ను స్థాపించి బాలికలకు విద్యావకాశాలు కల్పించాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షవిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది రష్యా విప్లవమే. కూలీల ఆర్థికాభివృద్ధిని కాంక్షించి, వారి పక్షం వహించి, వారి దుస్థితిని తెలియజేసిన మొదటి వైతాళికుడు ఉన్నవ. సామాన్య ప్రజల అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్నది ఉన్నవ అభిలాష.

## సమతుల్యతతోనే సృష్టి మనుగడ

**ఆత్మా శివాయోః జ్వలన శరీరమపి వీరుధాం**
**యోనిరాపస్య తే శుక్రం యో నిత్యమపిజ అంబసహః?**
**మహాభారతం (ఖాండవ దహన ఘట్టం)**

ఆకాశార్వాయువుః వాయువు అగ్నిః. 'నువు వాయువుకి అంతరాత్మవు. మొక్కలు, చెట్లు, లతల పెరుగుదల అంతా నీ వల్లే. నీ బలం నీటిలోనూ వ్యాపించి ఉంటుంది. నీళ్ల చల్లదనం, బలం నీ వల్లే. పంచభూతాలలో నువు అంతర్యామివి. ఈ పంచభూతాత్మకమైన దేహాన్ని ధరించిన మమ్మల్ని నిరంతరం రక్షించు'. ఈ ప్రార్థనలోని అంతరార్థం సృష్టి మనుగడకు మూలం సమతుల్యతే అని చెప్పడం. 'పరస్పర విరుద్ధ తత్త్వాలు' కలిగిన పంచభూతాల లక్ష్యం విశ్వ శ్రేయస్సుగా మనం అర్థం చేసుకోవాలి. అవి ఒకదానితో ఒకటి సహకరించుకోకపోతే సృష్టికి విఘాతం, వినాశనం తప్పదు. వాటి వశీకరణే భగవతత్త్వం. మనుషుల్లోనూ భిన్న మనస్తత్వాలు సహజం. పరస్పర సహకారం, సంయమనంతోనే అభివృద్ధి సాధ్యం. ఇదే సందేశాన్ని పంచభూతాలూ మనకు అందిస్తున్నాయి. జ్వాలాముఖి క్షేత్రంలో అమ్మవారు జ్యోతి స్వరూపం. అరుణాచలంలోని లింగాన్ని 'అగ్నిలింగం' అంటాం. 'లింగం' అంటేనే 'లీనమైనవాడు'. శక్తితో కూడిన శివుడు 'పంచకృత్యాలు' (సృష్టి, స్థితి, లయ, బంధం, మోక్షం) చేస్తుంటాడు. ఐదు భూతాలను సృజించింది ఆ తల్లే. మోక్షకృత్యం నుంచి ఆకాశం, బంధకృత్యం నుంచి వాయువు, లయకృత్యం నుంచి అగ్ని, స్థితికృత్యం నుంచి జలం, సృష్టికృత్యం నుంచి భూమి ఉద్భవించాయి. ఈ 'పంచకృత్యాల' నుంచే 'పంచభూతాలు' పుట్టాయి. అందుకే, ఒకదానితో ఒకటి సంయమనం. అగ్ని లేకపోతే జలం లేదు. అగ్నికి



శత్రువూ జలం. భూమికి ఆకాశం వ్యతిరేకం. ఈ పరస్పర సహకరమే సృష్టి ధర్మం. చాలామందికి వేదాల పట్ల ఆసక్తి ఉండటం లేదు. అర్థవంతంగా ఒక అవగాహనకు వస్తే 'వేదవిజ్ఞానం'పై ఎంతటి వారికైనా ఎనలేని విశ్వాసం, గౌరవం, భక్తి భావాలు పెరుగుతాయి. మన దేశం వేదభూమితో సహా యజ్ఞ భూమి కూడా. యజ్ఞానికి పురోహితుడు అగ్నిదేవుడు. ఈయనే దేవతలకు ఋత్విజుడు. సమస్త సంపదల ప్రదాత, శాశ్వతమైనవాడు, ఋషులతో పూజలు అందుకునేవాడు ఈ దైవం. ఆయన 'దేవతా సమేతుడై' యజ్ఞానికి వస్తాడు. అగ్నిహోత్రానికి హవిస్సును ఇవ్వడం ద్వారా మనం దేవతలను అందరినీ సంతృప్తి పరుస్తాం. తద్వారా ఆయన మానవులకు శుభాలను చేకూరుస్తాడు. అగ్ని సత్య స్వరూపుడు కూడా. హోమ ద్రవ్యాలకు కారకుడైన అగ్నియే యజ్ఞాలను కాపాడుతుంది. ఈ యజ్ఞాలే దేవతలకు అందుతున్నాయి. అగ్ని 'సృష్టి రక్షకుడు' కూడా. వెలుగు లేని ఈ ప్రపంచం చీకటిమయం. విశేషంగా వెలుగులను కురిపించేవాడు. 'వేయి రూపాయల నోటునైనా, పనికిరాని పేపరునైనా సమానంగానే' దహిస్తాడు. అంతటి సమదృష్టి. ఈ ప్రపంచమంతా పంచభూతాల మయం. మన శరీరంలో ఉన్న పదార్థాలూ వాటి కారకాలే. వాటిలో లీనమై నడిపించేదే లింగం. అందుకే, అవి మనకు అనుకూలించాలని తాపత్రయ పడుతుంటాం. అన్నింటి శక్తి మనకు కావాలి. అదీ సమపాళ్లలోనే. ఏది ఎక్కువైనా, తక్కువైనా తట్టుకోలేం. అప్పుడే మన ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. అందుకే, అన్నీ తానై ఉన్న అమ్మవారి ఆరాధన మనకు తప్పనిసరి. అప్పుడు పంచభూతాలు మనకు శివశక్తిమయమవుతాయి. కనుకే, మనిషికి జీవితాంతం అగ్ని ఆరాధన తప్పనిసరి. ఆగ్నేయంలోనే వంట పొయ్యి ఉంచి, తూర్పు దిక్కుగా ఉండి ఇల్లాలు పొయ్యిని వెలిగిస్తుంది. అన్నం అయిపోయాక, ఒక రెండు మెతుకులు అగ్నిహోత్రంలో వేసి నమస్కరిస్తుంది. ఇదీ మన సత్సాంప్రదాయం. ఇలా 'అగ్ని పూజ' భారతీయ జీవన విధానంగా మారింది.

## దశరథునికి కనిపించిన దృశ్యం

(నిన్నటి తరువాయి)

చూసిన మీరంతా ధన్యులు, అదృష్టవంతులు. నేనే దురదృష్టవంతుణ్ణి." వేలాడిపోయాడు దశరథుడు. "మహారాజా మహారాజా" కౌసల్య గొంతు చించుకుని అరుస్తోంది. ఆ అరుపులేవీ దశరథునికి వినిపించట్లేదు."రామా! నా తండ్రీ! అమ్మా! సీతమ్మా! లక్ష్మణా! మీరంతా నన్ను క్షమించాలి. కౌసల్యా, సుమిత్రా! మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను, నా తప్పులు మన్నించండి. కైకా! రాక్షసీ! నా చావుకి నువ్వే కారణం, నిన్ను మాత్రం క్షమించను, క్షమించలేను." అంటూ గగ్గోలు పెట్టాడు దశరథుడు. గగ్గోలు పెడుతున్నట్టుగా అతనికి అనిపించిందంతే! దగ్గరగా ఉన్న కౌసల్యకు మాత్రం మహారాజు ఏదో మూలుగుతున్నట్టనిపించింది. మూలిగి మూలిగి ముగిసిపోయాడు దశరథుడు. చనిపోయాడు. ఆకాశంలోంచి ఓ నక్షత్రం రాలిపోయింది. తెల్లారింది. వందిమాగధులు, పరిచారికలుసహా కౌసల్యామందిరానికి చేరుకున్నది సుమిత్ర. విషయం తెలుసుకుని బోరుమందామె. భూమిపై పడి శోకించింది.రాత్రి ఏ వేళకో కాని కైకకు నిద్రపట్టలేదు. తెల్లారినా మేల్కొనలేదామె. ఇంకా నిద్రపోతూనే ఉన్నది. దశరథుడు తన గొంతు నులుముతున్నట్టుగా కలగన్నదామె. ఊపిరాడక విలవిల్లాడుతూ లేచి కూర్చుంది. దగ్గుతూ, కన్నీటి పర్యంతమవుతూ చుట్టూ చూసింది. ఎటు చూస్తే అటు విషాదం కొట్టొచ్చినట్టుగా కనిపించసాగింది. కిటికీ రెక్కలు తొలగించి, కౌసల్య మందిరంకేసి చూసింది. గుంపులు గుంపులుగా జనం కనిపించారక్కడ. ఏమైంది? ఆందోళన చెందింది కైక. దశరథుని మరణం: భరతుని విషాదం రాముడు అడవుల పాలయ్యాడని సుమంత్రుడు చెప్పడంతో కౌసల్య రగిలిపోయింది. దశరథుణ్ణి నానా మాటలూ అన్నది. ఆమె కడుపు మంటను అర్థం చేసుకున్నాడు దశరథుడు. తను చేసిన పాపం ఏమిటి? ఎందుకిలా జరిగిందన్నది ఆలోచించసాగాడు. అప్పుడతనికి ముని కుమారుని మరణంగుర్తుకు వచ్చింది. ఆ మరణానికి తానూ, తను నేర్చుకున్న శబ్దవేధి విద్యా కారణం అంటూ, ఆనాడుజరిగిందంతా కౌసల్యకు చెప్పసాగాడు దశరథుడు. ఏనుగు అనుకుని తాను ప్రయోగించిన బాణం, ముని కుమారుని గుండెల్ని చీల్చిందని, ఆ దృశ్యాన్ని చూసి, దిగ్భ్రాంతి చెందానన్నాడతను. తర్వాత ఏమయ్యింది స్వామీ? ఆందోళనగా అడిగింది కౌసల్య. దశరథుడు చెప్పసాగాడిలా.



"ముని కుమారుడు నన్ను నిలువునా దహించేట్టుగా చూశాడు. అడవిలో కందమూలాలు తింటూ ఋషిలా జీవిస్తున్న తాను ఎవరికి ఏ అపకారం చేశానని ప్రశ్నించాడు. ఎందుకు కూల్చావని అడిగాడు. తన తల్లిదండ్రులు దాహం అంటే నీరు తీసుకు వెళ్ళేందుకు వచ్చానన్నాడు. కడవ నీట ముంచుతూ బాణానికి బలయ్యానన్నాడు.'దాహంతో అల్లాడుతున్న నా తల్లిదండ్రులకు నా ఈ స్థితిని చెప్పేదెవరు? చెప్పి, ఆ అంధులనూ, వృద్ధులనూ ఇక్కడికి తీసుకువచ్చేదెవరు?' అడి గాడు. మౌనంగా రోదిస్తూ మాట్లాడక నిల్చున్న నన్ను చూశాడు. దగ్గరగా పిలిచాడు. భయం భయంగా సమీపించానతన్ని.'దయచేసి, నువ్వే నా తల్లిదండ్రుల దాహార్తిని తీర్చు. ఈ నీటికుండ పట్టుకుని, ఇదిగో ఈ కనిపించే కాలిబాటలో వెళ్ళు. మా కుటీరం కనిపిస్తుంది.' అన్నాడు.'జరిగింది వివరించి, నా తండ్రిని శరణు వేడుకో! జరిగిందానికి ఎంతగానో చింతిస్తున్నానని చెప్పు. అతని పాదాలను ఆశ్రయించు. ప్రమాదం ఉండదు. లేకపోతే అతని శాపాగ్నికి దగ్ధం అయిపోతావు.' అన్నాడు.'నొప్పిని భరించలేకపోతున్నానయ్యా! గుండెల్లో గుచ్చుకున్న ఈ బాణాన్ని తొలగించి మరీ వెళ్ళు.' అన్నాడు. బాణాన్ని తీసేందుకు చేయిజాచి ఆగి పోయాన్నేను. బాణం తీస్తే అతను మరణిస్తాడు. బ్రాహ్మణుని చంపిన పాపం చుట్టుకుంటుందని ఆలోచించాను. నా అవస్థను గమనించాడు మునికుమారుడు. నవ్వుతూ అన్నాడిలా." ఆగాడు దశరథుడు. "ఏఉవన్నాడు స్వామీ? మునికుమారుడు ఏఉవన్నాడు?" దశరథుణ్ణి కుదుపుతూ ప్రశ్నించింది కౌసల్య."అంత బాధలోనూ అతనేఉవన్నాడో తెలుసా? 'బ్రహ్మహత్య చుట్టుకుంటుందని భయపడుతున్నావు కాబోలు! నీకు ఆ భయం అక్కరలేదు. నేను బ్రాహ్మణుణ్ణి కాను. నా తండ్రి వైశ్యుడు, నా తల్లి శూద్రస్త్రీ' అన్నాడు. స్పృహ కోల్పోయాడు.

(మిగతా రేపటి సంచికలో)

## అసలు మొటిమలు ఎందుకు వస్తాయి..



ప్రపంచంలో ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ మహిళలను పట్టి పీడించేది మాత్రం మొటిమలే. కొంతమంది ముఖం చూస్తే నున్నగా, మృదువుగా ఉంటుంది. మరికొంత మందిని చూస్తే ముఖం అంతా మొటిమలతో నిండిపోయింటుంది. అసలు ఈ మొటిమలు ఎందుకు వస్తాయి? వచ్చినప్పుడు ఏం చేయాలి? అన్న విషయాలు తెలుసుకుందాం. చాలామంది ఫోన్‌ను ముఖానికి దగ్గర పెట్టుకొని మాట్లాడుతుంటారు. దీనివల్ల ఫోన్‌కు ఉన్న బ్యాక్టీరియా ముఖంపై చేరి మొటిమల సమస్యకు కారణమవుతుంది. ఫోన్‌కు చెమట అంటుకొని అది మళ్లీ ముఖానికి తాకడం వల్ల మొటిమల సమస్య మరింత అధికమవుతుంది. ఫోన్ మాట్లాడేటప్పుడు ముఖానికి కాస్త దూరంగా పెట్టుకొని మాట్లాడాలి. వీలైతే ఇయర్ ఫోన్స్ వాడాలి. ఎప్పటికప్పుడు ఫోన్‌ను క్లీన్ చేసుకొని మాట్లాడితే మొటిమల సమస్య నుంచి బయట పడవచ్చు. చర్మాన్ని స్క్రబ్ చేయడం మంచిదే. దీనివల్ల చర్మంలోని చర్మకణాలు తొలగిపోతాయి. కానీ, మొటిమల సమస్యలు ఉన్నవారు మాత్రం స్క్రబ్ చేయకపోవడమే మంచిది. ఎందుకంటే స్క్రబ్బింగ్ వల్ల చర్మ సమస్యలు మరింత ఎక్కువవుతాయి. కాబట్టి మొటిమలతో బాధపడే వారు స్క్రబ్బింగ్‌కు దూరంగా ఉండాలి. ముఖం కడగడం వల్ల ముఖం శుభ్రంగా ఉండడంతోపాటు మొటిమల సమస్య తగ్గుతుంది. కానీ అతిగా కడగడం లాంటివి చేస్తే చర్మంలోని సహజ నూనెలు తగ్గి సమస్య మరింత ఎక్కువ అవుతుంది. ఇలా చేయడం వల్ల ముఖంలోని సహజ తేమ తగ్గి నూనె ఉత్పత్తి పెరుగుతుంది. జంక్‌ఫుడ్ అధికంగా తీసుకోవడం, నిద్రలేమి, ఒత్తిడి కారణంగా కూడా మొటిమల సమస్య తీవ్రంగా ఉంటుంది. తాజా పండ్లు, కూరగాయలు తీసుకొని, నీటిని ఎక్కువగా తాగుతుంటే మొటిమల సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

## తల్లి పాలు ఎన్నిసార్లు ఇవ్వాలి?



పుట్టినప్పటి నుంచి ప్రతి రెండు గంటలకోసారి పాలు ఇవ్వాలి. అంటే రోజుకి 12 సార్లు ఇవ్వాలి. వారం రోజుల పాపాయికి 45 నుంచి 60 మి.లీ. రెండు గంటలకోసారి ఇవ్వాలి. నెలరోజుల బిడ్డకు 60 నుంచి 150 మి.లీ. పాలు రోజుకి ఇవ్వాలి. బిడ్డ బరువు 2 కిలోలు ఉంటే 313 మి.లీ. , 2.5 కిలోల బరువుకు 391 మి.లీ., 3 కిలోల పాపకు 469 మి.లీ., 3.5 కిలోల బరువైతే 550 మి.లీ. పాలు రోజుకి ఇవ్వాల్సి ఉంటుంది. ఒక నెల పాపాయికి మనం అందించే మొట్టమొదటి కానుక తల్లిపాలే. జీవితమంతా ఆరోగ్యంగా ఉండటానికి కావాల్సిన పోషకాలు తల్లిపాల ద్వారా లభిస్తాయి. బిడ్డలో వ్యాధినిరోధకత పెరగడానికి అవసరమయ్యేవన్నీ తల్లిపాలలో ఉంటాయి. కాబట్టి తల్లిపాలు తాగి పెరిగిన బిడ్డలో వ్యాధి నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. మొదటి మూడు రోజులు కొలెస్ట్రమ్ వస్తుంది. ఇది ఇమ్యూనిటీ ఇవ్వడమే కాకుండా విరేచనకారిగా కూడా పనిచేస్తుంది. జీర్ణసంబంధ సమస్యలు రాకుండా నివారిస్తుంది. ఇది తప్పనిసరిగా పాపాయికి అందాలి. బిడ్డకు పాలిచ్చి పెంచిన తల్లుల్లో రొమ్ము క్యాన్సర్ అవకాశం చాలా తక్కువ. అన్నింటికీ మించి పాలివ్వడం వల్ల తల్లీబిడ్డలకు మధ్య అనుబంధం పెరుగుతుంది. బిడ్డ రోజుల పాటు తల్లిపాలు పట్టడం వల్ల పాపాయికి 3 ఏండ్ల వయసు వచ్చే వరకు ఆహార పదార్థాల ద్వారా వచ్చే అలర్జీ, 17 ఏండ్ల వయసు వరకు శ్వాస వ్యవస్థ సంబంధిత అలర్జీల నుంచి రక్షిస్తుంది. బిడ్డకు ఆరు నెలల వయసు వరకు తల్లిపాలు ఇవ్వడం తప్పనిసరి. ఆ తర్వాత కూడా పాలతో పాటుగా వీనింగ్ ఫుడ్ ఇవ్వాలి. పాపాయికి 2 ఏండ్ల వయసు వరకు ఇస్తే మంచిది. మీ పాపాయికి పాలు సరిపోవడం లేదేమో అని అనుమానంగా ఉందన్నారు. పాపాయి రోజులో 6 సార్లు మూత్ర విసర్జన చేస్తుంటే మీ పాలు సరిపోతున్నాయని అర్థం. అంతకన్నా ఎక్కువ చేసినా ఫరవాలేదు గానీ తక్కువ ఉండవద్దు. కరోనా ఉన్నవాళ్లు కూడా తల్లిపాలు ఇవ్వవచ్చు. రిస్క్ కన్నా లాభాలే ఎక్కువ కాబట్టి మానవద్దు.

ఉప్పు సంద్ర సమానుడు ఉన్నతధన
వంతుడెవ్వరికినెపుడు పనికిరాడు
ఊటబావితోటి
సమానుడు రుసుగుణుడు
ఊరుయందరి కిని
నెంతొను పకరించు



- మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769

అమ్మకు ఎప్పుడూ కొడుకే లోకం, నాన్నకైతే మాత్రం కూతురే సర్వస్వం. కొడుకుకి ధైర్యం అమ్మ అయితే...కూతురికి బరోసా నాన్న. కొడుకుకి నాన్నంటే భయం, అందుకే అన్నీ అమ్మతోనే చెబుతాడు భయపడకుండా. అమ్మ అయితే తిడుతుంది అని...ఏది కావాలన్నా, కూతురు నాన్నతో చెబుతుంది. అందుకే... అబ్బాయిలకు అమ్మంటే ప్రేమ, అమ్మాయిలకు నాన్న అంటే ప్రాణం. ఏది ఏమైనా...పిల్లలకు "మానవరూపంలో ఉన్న దేవుళ్ళు" మాత్రం తల్లిదండ్రులే...?



- నగేష్‌వర్మ, విశాఖపట్నం






# పవర్ స్టార్ సంపన శృతి



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – నటుడు నిర్మాత బండ్ల గణేష్ కి మధ్య ప్రత్యేకమైన అనుబంధం ఉంది. కమెడియన్ స్థాయి నుండి స్టార్ ప్రొడ్యూసర్ స్థాయికి ఎదిగిన బండ్ల గణేష్ పవన్ కళ్యాణ్ తో 'తీన్ మార్' సినిమా నిర్మించాడు. ఈ సినిమా పరాజయం పాలైనా పవన్ పిలిచిమరీ 'గబ్బర్ సింగ్' సినిమాకి ప్రొడ్యూసర్ గా బండ్ల గణేష్ కి బాధ్యతలు అప్పగించారు. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అందుకుంది. అప్పటివరకు పవన్ కళ్యాణ్ కెరీర్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా.. పవన్ కళ్యాణ్ ని ఫ్లాపుల నుంచి బయటపడిన సినిమాగా నిలిచింది. ఇక ఈ సినిమాతో హరీష్ శంకర్ స్టార్ డైరెక్టర్ గా మారిపోయాడు.. ఐరన్ లెగ్ గా ముద్రపడిన శృతి హాసన్ సక్సెస్ఫుల్ హీరోయిన్ అనిపించుకుంది. కాగా 'గబ్బర్ సింగ్' సినిమాలో హీరోయిన్ గా శృతి హాసన్ ని తీసుకోవమని పవన్ కళ్యాణ్ సూచించాడట. అప్పటికే తెలుగులో 'అనగనగా ఓ ధీరుడు' 'ఓ మై ఫ్రెండ్' వంటి ఫ్లాప్ చిత్రాలలో నటించిన శృతి హాసన్ కి టాలీవుడ్ లో ఐరన్ లెగ్ అనే ముద్ర పడిపోయింది. అయితే పవన్ మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా శృతి నే హీరోయిన్ గా రికమెండ్ చేశారట. అంతేకాకుండా ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ పవన్ కళ్యాణ్ తో 'శృతి హాసన్ ఫ్లాపుల్లో ఉందని.. అందుకే ఈ అమ్మాయి మనకు వద్దని' అన్నాడట. అయితే దానికి పవన్ కళ్యాణ్ 'నువ్వు నేను ఏమైనా అన్నీ సూపర్ హిట్స్ ఇచ్చామా?' అని నవ్వుతూ సమాధానం ఇచ్చాడట. ఈ సినిమా శృతి హాసన్ కెరీర్ కి ఎంతటి ప్లస్ అయిందో అందరికి తెలిసిందే. ఇకపోతే శృతి హాసన్ ఆ తర్వాత పవన్ కళ్యాణ్ తో 'కాటమరాయుడు' సినిమాలో నటించింది. అంతేకాకుండా ప్రస్తుతం పవన్ నటిస్తున్న 'వకీల్ సాబ్' సినిమాలో కూడా కీలక పాత్రలో నటిస్తోంది.



## ఆమె బయోపిక్‌లో నటించాలని ఉంది..!

ఈ మధ్య కాలంలో బయోపిక్‌ల హవా బాగానే నడుస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీ, తమిళ్ ఇలా పలు ఇండస్ట్రీల్లో ఇప్పటికే ఎంతో మంది బయోపిక్ లు తెరకెక్కాయి. పలువురు సినీ ప్రముఖులు, రాజకీయనేతలు, క్రీడా ప్రముఖులు ఇలా చాలా మంది జీవిత చరిత్రలే తెరకెక్కాయి. ఇంకా చాలా మంది బయోపిక్ లు లైన్ లో వున్నాయి. ఇదిలా ఉండగా తనకు కూడా ఒక వెటరన్ యాక్ట్రెస్ బయోపిక్ లో నటించాలని ఉంది అంటుంది టాలెంటెడ్ యాక్ట్రెస్ ఐశ్వర్య రాజేష్. ఇంతకీ ఐశ్వర్య రాజేష్ నటించాలనుకున్న హీరోయిన్ ఎవరనుకుంటున్నారా..? ఆమె ఎవరో కాదు నటి మనోరమ. దివంగత నటి మనోరమ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. తమిళంతోపాటు తెలుగులో కూడా పలు సినిమాల్లో నటించారు మనోరమ. దాదాపుగా 1500కు పైగా సినిమాల్లో ఆమె నటించారు. ఐదువేలకు పైగా నాటకాలు వేశారు. అలాగే, పలు టీవీ సీరియల్స్‌లో కనిపించారు. ఎన్నో గొప్ప సినిమాల్లో నటించిన మనోరమ 78 ఏళ్ల వయసులో 2015లో కన్నుమూశారు. అలాంటి నటి మనోరమ బయోపిక్‌లో నటించాలని ఉందని.. ఆమె పాత్రలో నటించి జాతీయ స్థాయిలో అవార్డు పొందాలని ఆశపడుతున్నానని, అది త్వరలో నెరవేరాలని కోరుకుంటున్నానని తెలుపుతుంది ఐశ్వర్య రాజేష్. మరి త్వరలోనే ఐశ్వర్య రాజేష్ కల నెరవేరాలని కోరుకుందాం. కాగా విభిన్నమైన కథలతో.. తన నటనతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఐశ్వర్య రాజేష్. ప్రస్తుతం 'భూమిక' అనే తమిళ చిత్రంలో నటిస్తోంది ఐశ్వర్య రాజేష్. ఈ చిత్రానికి రతీంద్రన్ ఆర్.ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. కార్తీక్ సుబ్బురాజ్, సుదన్ నిర్మిస్తున్న ఈ సినిమాలో ఐశ్వర్యా రాజేష్ సైక్రియాటిస్టు పాత్రలో నటిస్తోంది.

# ఇలానే తిరుగుతాం..

సౌత్ సినిమా ఇండస్ట్రీలో నయనతార ఒక స్టార్ హీరోయిన్ గా సేఫ్ జోన్ లో చక్రం తిప్పుతోంది. తనకు తానే పోటీ అనేలా మిగతా హీరోయిన్స్ ని ఒక విధంగా డామినేట్ చేస్తోందనే కామెంట్స్ వస్తున్నాయి. తనపై ఎన్ని విమర్శలు వచ్చినా కూడా ఆమె కనీసం తిరిగి కూడా చూడదని అందరికి తెలిసిన విషయమే. ఇక ఆమె పెళ్లిపై అనేక రకాల వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా ఆమె బాయ్ ఫ్రెండ్ విగ్నేష్ పెళ్లిపై ఎవరు ఊహించని విధంగా కామెంట్ చేశారు.సాధారణంగా నయనతార మీడియాకు దూరంగానే ఉంటుందని అందరికి తెలిసిందే. ఇక సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ ఈవెంట్స్ లలో కూడా ఆమె పాల్గొనదని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ ఆమె ప్రస్తుత ప్రియుడు విగ్నేష్ మాత్రం అందుకు కాస్త భిన్నంగా ఉంటాడు. రూమర్స్ గురించి పెద్దగా పట్టించుకోడు గాని నయనతారతో ఉన్న రిలేషన్ పై మాత్రం ప్రతి ఇంటర్వ్యూలో స్పందిస్తూనే ఉంటాడు.ఇక రీసెంట్ గా పెళ్లిపై కాస్త ఎక్కువ ప్రశ్నలు ఎదురవ్వడంతో విగ్నేష్ స్పందించక తప్పలేదు. నయనతార విగ్నేష్ శివన్ ఒక పురాతనమైన గుడిలో పెళ్లి చేసుకోబోతున్నారని నయనతార తన సన్నిహితుల సహాయంతో పెళ్లికి ముందే ఒక భారీ హోమం చేయబోతున్నట్లు టాక్ వచ్చింది. ఆ విషయాలపై వారిద్దరు ఇంతవరకు స్పందించలేదు. కానీ పెళ్లిపై విగ్నేష్ ఈ విధంగా వివరణ ఇచ్చారు. ఆ దర్శకుడు మాట్లాడుతూ.. మేమిద్దరం మా పనులతో చాలా బిజీగా ఉన్నాం. నేను నా డైరెక్షన్ వర్క్ తో బిజీగా ఉంటే నయన్ హీరోయిన్ గా తీరిక లేకుండా కష్టపడుతోంది. ఇంకా మేము చాలా సాదించాల్సి ఉంది. ఒకవేళ డేటింగ్ బోర్ కొడితేనే పెళ్లి చేసుకోవాలనే నిర్ణయం తీసుకుంటాం. అంతవరకు ఇలానే ఉంటామని విగ్నేష్ వివరణ ఇచ్చారు. విగ్నేష్ ఇచ్చిన క్లారిటీతో ప్రస్తుతం వారు పెళ్లి గురించి అంతగా ఆలోచించడం లేదనే తెలుస్తోంది. గతంలో నయన్.. శింబు, ప్రభుదేవాను ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్న చివరి నిమిషంలో విడిపోయిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు విగ్నేష్ శివన్ ని ఎలాగైనా పెళ్లి చేసుకోవాలని నయన్ రెడీ అవుతున్నట్లు సమాచారం.



## దుమ్ములేపుతోన్న అఖిల్

అక్కినేని అఖిల్.. విజయం కోసం పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. అఖిల్, హలో, మిస్టర్ మజ్ను ఏవీ కూడా అఖిల్‌కు సక్సెస్‌ను అందించలేకపోయి. తండ్రి నాగ్ మద్దతు ఉన్నా కూడా సినిమాలేవీ వర్కౌట్ కావడం లేదు. విక్రమ్ కే కుమార్, వెంకీ అట్లూరి వంటి వారు కూడా అఖిల్‌కు విజయాన్ని కట్టబెట్టలేకపోయారు. అయితే ఈ సారి మాత్రం ఎలాగైనా హిట్టు కొట్టాలనే కసితో వస్తున్నాడు. బొమ్మరిల్లు సక్సెస్ కొట్టిన భాస్కర్.. అఖిల్‌ను మోస్ట్ ఎలిజబుల్ బ్యాచ్‌లర్‌గా చూపించబోతోన్నాడు. అయితే ఈ సినిమా ఈ ఇద్దరికీ సవాల్ వంటిదే. అసలే రాక రాక వచ్చిన అవకాశాన్ని బొమ్మరిల్లు భాస్కర్ ఉపయోగించుకుని సక్సెస్ అవుతాడో లేదో చూడాలి. మామూలుగా అయితే ఈ పాటికే అఖిల్ మోస్ట్ ఎలిజబుల్ బ్యాచ్‌లర్ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. కరోనా కారణంగా అంతా తారుమారైంది. ఇటీవలె విడుదల చేసిన ఓ పోస్టర్‌కు విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. పూజా హెగ్డే తన కాళ్లను అఖిల్‌పై వేయడం అందర్నీ ఆకట్టుకుంది. ఇక తాజాగా అఖిల్ తనలోని కొత్త యాంగిల్‌ను చూపించేందుకు సిద్ధమయ్యాడు. ఈ మేరకు జిమ్‌లో తెగ కష్టపడి బాడీని పెంచేస్తున్నాడు. ఈ సందర్భంగా అఖిల్ పోస్ట్ చేస్తూ.. 'ఇక నా ఆట, ఇంటెన్సిటీ, హార్డ్ వర్క్‌ను మరో లెవెల్‌కు తీసుకురావాల్సిన సమయం వచ్చింది.. నాలో ఉన్న ఇంటెన్సిటీ, హార్డ్ వర్క్.. నా జీవితంలో కొత్త దశ ప్రారంభం అయింది.. నాలో వచ్చిన ఈ మార్పే నా జీవితంలో అన్నింటి కంటే ప్రత్యేకమైంది. ఇది నా జీవితంలో ఎన్నో మార్పులను తీసుకురాబోతోంది. ఇంకా ఎన్నెన్నో రాబోతోన్నాయి' అంటూ చెప్పుకొచ్చాడు.





## బెలూన్స్ బిజినెస్‌పై సీరియస్ అయిన హాటీ



తెలుగు మరియు తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ హన్సిక గత రెండు మూడు సంవత్సరాలుగా ఎక్కువగా ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అవుతోంది. లేడీ ఓరియంటెడ్ చిత్రాలు చేయడంతో పాటు ప్రాముఖ్యత లేని పాత్రలు చేస్తు ఉండటంతో ఈమె కెరీర్ ముగిసినట్లే అంటున్నారు. ఈ సమయంలో ఈమె ఒక బిజినెస్ ప్రారంభించింది అంటూ ఒక తమిళ మీడియా సంస్థ ఒక కథనం ప్రసారం చేసింది. దాంతో హన్సికకు కోపం వచ్చింది. ఇంతకు ఆ బిజినెస్ ఏంటో తెలుసా.. బెలూన్స్ బిజినెస్. ఫంక్షన్స్ మరియు ఇతర కార్యక్రమాలకు డెకరేషన్ కోసం ఈమె బెలూన్స్ సరఫరా చేస్తుంది అంటూ ఒక ఫన్నీ కథనంను వారు అల్లడం జరిగింది. బెలూన్స్ బిజినెస్ లో హన్సిక బంధువులు ఉన్నారట. దాంతో ఆమె కూడా అదే బిజినెస్ లో దిగాలని నిర్ణయించుకుని మొదలు పెట్టింది అంటూ ఆ కథనంలో పేర్కొనడం జరిగింది. అయితే ఆ వార్తలపై హన్సిక సీరియస్ అయ్యింది. ట్విట్టర్ లో ఆ కథనంపై స్పందించిన హన్సిక సదరు మీడియా సంస్థకు కౌంటర్ ఇచ్చింది. నేను ఎలాంటి వ్యాపారం చేయబోతున్నాను అనే విషయంలో మీ ఆలోచనకు పదును పెట్టినందుకు థ్యాంక్స్. నిజంగా ఈ వార్త నాకు క్రాక్ తెచ్చేలా ఉంది. నేను ఊహించని దాని గురించి మీరు ఆలోచించారు. అది నాకు ఆశ్చర్యంగా ఉందంటూ ఆమె కామెంట్స్ చేసింది. మొత్తానికి తను ఎలాంటి బిజినెస్ లు చేయడం లేదు సినిమాలతోనే ఇంకా బిజీగా ఉన్నట్లుగా చెప్పే ప్రయత్నం చేసింది.

# కథానాయికల చూపు ఓటీటీల వైపు..



కథానాయికల చూపు ఓటీటీల వైపు మళ్లుతోంది. భవిష్యత్ అంతా ఈ రంగంలో ఉందనేది ఇప్పటికే స్పష్టం అయిపోవడంతో చాలా మంది టాలీవుడ్ కథానాయికలు తెలివిగా ఆలోచిస్తున్నారు. ఇప్పటికే సమంత.. అమలాపాల్ .. నిత్యామీనన్ లాంటి భామలు ఓటీటీల్లో నటిస్తున్నారు. వీళ్ల బాటలోనే దిల్లీ బ్యూటీ రాశీ ఖన్నా కూడా ఓటీటీ డీల్ మాట్లాడుకుందని తెలుస్తోంది. వెంకీ మామ -ప్రతి రోజూ పండగే సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ చూసిన తరవాత స్టార్ హీరోయిన్ గా నెక్స్ట్ లెవల్ అందుకునేందుకు రాశీఖన్నా రకరకాల ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. ఇంతలోనే క్రైసిస్ ఇలా చెక్ పెట్టేసింది. ఈ సంవత్సరం ప్రారంభంలో విడుదలైన వరల్డ్ ఫేమస్ లవర్ తో వైఫల్యాన్ని ఎదుర్కోవడం మైనస్ అయ్యింది. ప్రస్తుతం ఈ భామ తెలుగు – తమిళ రెండింటిలో కొన్ని పెద్ద బడ్జెట్ చిత్రాల కోసం మేకర్స్ తో చర్చలు జరుపుతోంది. సినిమాల వరకే కాదు.. మునుముందో ఓటీటీలోనూ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. తాజా వార్త ఏమిటంటే రాశి త్వరలో తన డిజిటల్ అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉంది. ఆమె ఒక హిందీ వెబ్ సిరీస్ లో నటించేందుకు సంతకం చేసినట్లు సమాచారం. వెబ్ సిరీస్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారిక ధృవీకరణ చేయాల్సి ఉంటుంది. వెబ్ వేదికపై లస్ట్ స్టోరీస్ బ్యూటీ కియరా అద్వాణీలా చెలరేగుతుందా? అన్నది చూడాలి.

## ఉప్పెనకు ఓటిటి భారీ ఆఫర్..



ఒక డెబ్యూ హీరో సినిమాకి 10 కోట్లు పైబడిన బిజినెస్ అంటే పెద్ద ఆఫరే. మెగా ఫ్యామిలీ నుంచి పరిచయం అవుతున్న వైష్ణవ్ తేజ్ తొలి సినిమాకే ఏకంగా 13కోట్ల మేర ఓటీటీ ఆఫర్ వరించిందని సమాచారం. అయినా ఓటీటీ రిలీజ్ కి మేకర్స్ ససేమిరా అనేశారట. కారణం ఏమై ఉంటుంది? అంటే.. ఉప్పెనను ఎట్టిపరిస్థితిలో థియేట్రికల్ రిలీజ్ చేయాలనే పంతంతోనే మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు ఉన్నారట. ఇప్పటికే ఉప్పెన పాటలు పెద్ద సక్సెసయ్యాయి. కొత్త జంట పెర్ఫామెన్స్ అదరగొడుతోంది. ముఖ్యంగా కృతి శెట్టి అందచందాలకు కాలేజ్ కుర్రకారు ఫిదా అయిపోయారు. అందుకే ఈ సినమా 100 పర్సంట్ లవ్ రేంజులో పెద్ద హిట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారట. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం వేరుగా ఉంది. థియేట్రికల్ రిలీజ్ చేయాలంటే కచ్చితంగా వ్యాక్సిన్ లేదా టీకా రావాల్సి ఉంటుంది. ఇప్పట్లో అందుకు ఆస్కారం కనిపించడం లేదు. దీంతో సంక్రాంతి వరకూ వేచి చూడాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరోవైపు 13 కోట్ల ఆఫర్ తో ఓటీటీ కంపెనీ వెంటపడుతోందని తెలిసింది. కానీ ఇది డెబ్యూ హీరో సినిమా అయినా మైత్రి సంస్థ ఏమాత్రం రాజీకి రాకుండా 22 కోట్ల మేర బడ్జెట్ ని ఖర్చు చేసింది. ఈ సినిమాకి సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించారు. భారీ మొత్తాన్ని బాక్సాఫీస్ వద్ద వసూల్ చేయాల్సి ఉన్నందున మేకర్స్ కూడా ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రేజీ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. తమిళ టాప్ నటుడు విజయ్ సేతుపతి ప్రధాన విలన్‌గా నటించారు. సేతుపతికి పారితోషికం భారీగానే ముట్టజెప్పిన సంగతి తెలిసిందే.




## నా ప్రాణం పెట్టి చేశాను..

సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ సోలో బ్రతుకే సో బెటర్ అనే సినిమాపై భారీగానే హైప్ క్రియేట్ అవుతోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన నో పెళ్లి అనే ఫస్ట్ సింగిల్ ఓ రేంజ్‌లో వైరల్ అయింది. రానా, వరుణ్ తేజ్ వంటి వారి సాయంతో బాగానే ప్రమోట్ చేశాడు. ఇక నో పెళ్లి అనే సిగ్నేచర్ స్టెప్ ఓ రేంజ్‌లో క్లిక్కయింది. ఇక రెండో పాట కోసం వేసిన ఎత్తు అందర్నీ ఆశ్చర్యపరిచింది. దీని కోసం జనాలను బాగానే పిచ్చోళ్లను చేశారు.సెకండ్ సింగిల్ కోసం చేపట్టిన ప్రమోషన్స్ భాగానే వైరల్ అయ్యాయి. 'ఒక్కో సారి మనం ఎన్నో అనుకుంటాం కానీ ఆ టైం వచ్చినప్పుడు మరి'.. అంటూ ఓ వీడియో షేర్ చేశాడు. టాలీవుడ్ సింగిల్ ఆర్మీ అనే వాట్సాప్ గ్రూపులోంచి ఈ మధ్యే నిఖిల్, నితిన్, రానావంటి వారు పెళ్లి చేసుకుని అందులోంచి లెఫ్ట్ అయ్యారని, ఇక తాజగా తన వంతు వచ్చిందని ప్రభాస్‌కి సారీ చెబుతూ లెఫ్ట్ అయ్యాడు. అయితే ఈ ప్రకటన తన పెళ్లి గురించేనని కొందరు పప్పులో కాలేశారు. తీరా అది సోలో బ్రతుకే సో బెటర సెకండ్ సింగిల్ కోసమని తెలిశాక అందరూ ముక్కున వేలుసుకున్నారు. ఇక ఈ పాట రేపు ఉదయం పది గంటలకు రిలీజ్ కాబోతోంది. ఈ మేరకు తమన్ ఎమోషనల్ ట్వీట్ చేశాడు. రేపటికి అంతా సిద్దమైంది.. ఈ పాటను నా ప్రాణం పెట్టి చేశాను.. సాయి ధరమ్ తేజ్ పట్ల నాకున్న ప్రేమ, నమ్మకానికి ప్రతిబింబంలా ఈ పాట ఉంటుంది. హే ఇది నేనేనా అనే పాట మీ అందరికీ పిచ్చెక్కిస్తుందని చెప్పుకొచ్చాడు.

## ఒరేయ్ బుజ్జిగా విడుదలకు సిద్ధం

రాజ్ తరుణ్ కొత్త సినిమా ఒరేయ్ బుజ్జిగా విడుదలకు సిద్ధమైంది. అన్నీ బాగుంటే, ఈపాటికి ఈ సినిమా థియేటర్లలో విడుదలయ్యేదే. ఇప్పుడు ఓటీటీ రిలీజ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈలోగా రాజ్ తరుణ్ మరో కొత్త సినిమాపై సంతకం చేశాడు. మధుర శ్రీధర్ నిర్మాతగా రాజ్ తరుణ్ కథానాయకుడిగా ఓ చిత్రం రూపొందనుంది. ఈ చిత్రానికి సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తారు. అల్లు శిరీష్ ఏబీసీడీ చిత్రంతో దర్శకుడిగా మారాడు సంజీవ్. ఇది రెండో సినిమా. చిరు అల్లుడు సత్యదేవ్‌తోనూ ఓ సినిమా ఓకే అయ్యింది. అయితే దానికంటే ముందుగా.. రాజ్ తరుణ్ సినిమానే పట్టాలెక్కే అవకాశాలున్నాయి. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడవుతాయి.



# తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప




## బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షుడుగా అద్దంకి.సూర్య.



**రాజమహేంద్రవరం, వార్తావళి, సెప్టెంబర్ 24 :** బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తూ.గో.జిల్లా అధ్యక్షుడుగా అద్దంకి. సూర్య ఏకగ్రీవముగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా అద్దంకి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో తనకు ఈ భాధ్యతను అప్పజెప్పినందకు తన సాయశక్తులా సంఘానికి సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పదిలం.బెన్నబాబు,యస్.రాము.రాష్ట్రసెక్రటరీ శిరికి.శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి ఏ.శ్రీనివాస్ కుమార్,రాష్ట్ర గౌ.సలహాదారుడు,ఏలేశ్వరం మండల అధ్యక్షుడు శ్యామ్ కుమార్ మరియు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బర్రే.నరసింహ మూర్తి,షేక్.ఆశిక్ మరియు జిల్లా సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## విద్యార్థుల ఆరోగ్య రక్షణకు గూడపురెడ్డి సాయం




**ఉదయగిరి సెప్టెంబర్ 24 వార్తావళి:** నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ల్లోని విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా భావించి ప్రముఖ వ్యాపారవేత్త వైఎస్ఆర్సిపి నాయకులు గూడపు. శేఖర్ రెడ్డి తన సొంత నిధులతో పాఠశాలలో శానిటేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గురువా రం సీతారామపురం మండలం బసినేనిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శానిటేషన్ చేపట్టిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటకు నాడు. నేడు పథకం కింద కోట్లాది రూపాయలను మంజూరు చేసి పాఠశాలలను సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దిరు అన్నారని 6 నెలల క్రితం కరోనా వైరస్ నేపథ్యంలో మూతపడిన పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా రాష్ట్రంలోనే ప్రప్రథమంగా తన వంతు గా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శానిటైజర్ చేయించేందుకు ముందుగా సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ పని ప్రారంభించడం జరిగిందన్నారు ఈ ప్రాంత వాసి గా తన సంపాదనలో కొంత మేర కు జగనన్న ఆశయాలలో పాలుపంచుకోవాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం సొసైటీ ప్రెసిడెంట్ చితం రెడ్డి. సుబ్బారెడ్డి, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంటపొలాల్లో ఏనుగు బీభత్సం



**చిత్తూరు, వార్తావళి, సెప్టెంబర్ 24:** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో దారుణం చోటుచేసుకుంది. దారితప్పిన ఏనుగు పంటపొలాల్లో బీభత్సం సృష్టించింది. వేరుశనగ పొలానికి కాపలాగా ఉన్న తండ్రీకూతుళ్లపై దాడి చేసింది. ఈ దాడిలో కూతురి సోనియా అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె తండ్రి మురుగన్ అక్కడి నుంచి పరిగెత్తి ప్రాణాలు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. మృత్యువాత పడిన సోనియా ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. లాక్‌డౌన్ కారణంగా కళాశాలలు లేకపోవడంతో తండ్రికి సాయంగా ఉండేందుకు పొలానికి వెళ్లి మృత్యువాతపడింది. ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది. సమాచారం అందుకున్న జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ శంకర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. యువతి కుటుంభ సభ్యులను పరామర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాడపల్లి వెంకన్న రథం

**ఆత్రేయపురం, వార్తావళి, సెప్టెంబర్ 24:** కోనసీమ తిరుమల ఏడు శనివారాల వెంకన్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి రథం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం సత్యనారాయణ రాజు తెలిపారు, స్వామివారి రథంతో పాటు ఆలయానికి చెందిన సింహ వాహనం, హంస వాహనం, అశ్వవాహనం, గరుడ వాహనం, లతోపాటు పది రకాల స్వామివారి వాహనాలను కూడా సీసీ కెమెరాలను పర్యవేక్షణలో ఉంచటమే కాకుండా నిరంతరం ఒక వ్యక్తిని సెక్యూరిటీ గా నియమించడం జరిగిందన్నారు, అలాగే ప్రకృతి వైపరీత్యాల రిచా వచ్చే అనర్థాలను ఎదుర్కోవడానికి స్వామివారి రథంతో పాటు ఆయన వాహనాలకు కూడా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇన్సూరెన్స్ చేయడం కూడా జరిగిందన్నారు, నవంబర్ నెల ఆఖరి లోపు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో స్వామివారి రథానికి నూతన గృహం నిర్మిస్తున్నట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, అలాగే స్వామి వారి ఆలయానికి చుట్టుపక్కల తో పాటు స్థానిక పార్కింగ్ లో కూడా పలు సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం స్వామివారి ఆలయం తో పాటు ఆయన వాహనాలు కూడా భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

## ఎమ్మెల్యే పర్వతపై వరుపుల రాజా ఫైర్

**ప్రత్తిపాడు, వార్తావళి, సెప్టెంబర్ 24:** ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పై ప్రత్తిపాడు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల రాజా ఫైర్ అయ్యారు. ప్రత్తి పాడులో టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరుపుల రాజా మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తు న్నామని రాజా పేర్కొన్నారు. ప్రత్తిపాడులో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విసిరిన సవాలుకు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ సమాధానం ఇవ్వకుండా మౌనం వహిం చడం ఏమిటని నెహ్రూ విసిరిన సవా లుకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారా అని ఎమ్మెల్యేకు వరుపుల రాజా సవాల్ విసి రారు. మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వంటి సీనియర్ నాయకులను గౌరవిం చడం మరిచి ఆ గౌరవం గా మాట్లా డటం మంచిది కాదని హితవు పలికారు. మాజీ హోం మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప పెద్దాపురం నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి జగన్ గాల్లో కూడా చినరాజప్ప ఎమ్మెల్యేగా గెలు పొందారు అని అంతేకానీ చేతగాని ఎమ్మెల్యేగా చినరాజప్ప వ్యవహరించలేదని మం డిపడ్డారు. జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని రాజా అన్నారు. లంపకలోవ సొసైటీ లో జరిగిన అవినీతిపై చేసిన నాయకులకు మీడియా ముఖంగా తెలియజేస్తున్నానని న్యాయస్థానం తీర్పు ఇచ్చాక ప్రజలకు వచ్చి మీడియా ముఖంగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని రాజా మీడియాకు వివరించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే గత 15 మాసాలుగా చేసిన అభివృద్ధి లో అవినీతి ఎంతో త్వరలోనే చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని రాజా ఎమ్మెల్యే పై విమర్శలు గుప్పించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తప్పుడు కేసులు పెట్టి కార్యకర్తలను వేధించడం ప్రజల చూస్తున్నారని అన్యాయంగా కేసులు పెడితే పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేపై వరుపుల రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు నేతృత్వంలో శంఖవరం రౌతులపూడి మండలాల్లో నువ్వు చేసిన అవినీతి ప్రజలకు తెలియనిది కాదని రాజా హితవు పలికారు. ముగ్గురు మాజీ శాసనసభ్యులు సహకారంతో గెలిచావు అని రాజా విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యేగా ఎన్ని ఓట్లతో ప్రజలకు తెలుసు అని పక్క నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకి భారీ మెజార్టీ వస్తే ఈ నియోజకవర్గంలో నీకు వచ్చిన మెజార్టీ పై ఆలోచన చేసుకుంటే మంచిదని అప్పుడు తెలుస్తుంది అని ఎమ్మెల్యేపర్వతకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు టిడిపి నాయకులు వెన్న శివ పాల్గొన్నారు.

## పోలీసులు -మావోయిస్టులు మధ్య కాల్పులు



భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చెన్నపురంలో పోలీసులు -మావోయిస్టులు మధ్య కాల్పులు జరిగాయి. ఆ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. మృతి చెందిన మావోయిస్టులు చర్ల, శబరి ఏరియా కమిటీ సభ్యులుగా పోలీసులు భావిస్తున్నారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రేదేశంలో ఒక పిస్టల్, ఒక 8.ఎంఎం రైఫిల్, బ్లాస్టింగ్ సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఈ నెల 21 నుండి 27 వరకు మావోయిస్ట 16 వ ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్ట లు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు అడవిని జల్లెడ పడుతున్నారు. భద్రాద్రి జిల్లా స్పెషల్ పోలీస్ టీమ్ చర్ల మండలంలోని చెన్న పురం అటవీప్రాంతంలో పక్కా సమాచారంతో కుంబింగ్ చేపట్టింది. ఈ క్రమంలో మావోయిస్టులు తారస పడటంతో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగినట్టు సమాచారం.

## అందుకే జగన్ ఢిల్లీ పర్యటన

**అమరావతి:** సంజాయిషీలు చెప్పడానికే సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలు తప్ప.. రాష్ట్రానికి రావా ల్సినవి సాధించడానికి కాదని శాస నమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు దుయ్యబట్టారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో అరాచకాలు, అవినీతి చేయడం ఢిల్లీ వెళ్లి చీవాట్లు తినడమే జగన్ పని అని విమర్శించారు. తన కేసుల భవిష్యత్తే తప్ప రాష్ట్ర భవిష్యత్తు జగన్‌కు పట్టదని మండిపడ్డారు. ప్రత్యేక హోదా పేరెత్తడం జగన్ మరచిపోయి 16 నెలలైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగ్గోలు పెట్టిన వైకాపా నోరు ఇప్పుడెందుకు మూతపడిందని నిలదీశారు. కోర్టులో ఉన్న అమరావతి అంశంపై పదే పదే కేంద్రాన్ని ఒత్తిడి చేయడం గరనీయమని విమర్శించారు. ఇప్పటి వరకు జగన్ ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లారు? 16 నెలల్లో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత సీఎంపై ఉందని డిమాండ్ చేశారు. 16 నెలల్లో రూ.1.28లక్షల కోట్లు అప్పులు తేవడమే జగన్ మోహన్‌రెడ్డి రికార్డని ఎద్దేవా చేశారు. 31వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు పనులతో చంద్రబాబు గిన్నిస్ రికార్డు సాధిస్తే... నెలకు రూ.8వేల కోట్ల అప్పులు తేవడంలో జగన్ ప్రపంచ రికార్డు నెలకొల్పారని దుయ్యబట్టారు. దేశంలోనే టాప్ 3 లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు 21వ స్థానానికి పతనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తులు కొల్లగొట్టడంపై తప్ప సమాజంలో ఆస్తులు కల్పనపై వైకాపాకు దృష్టిలేదని విమర్శించారు.

## భారతి తండ్రిని పరామర్శించిన జగన్

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. తిరుమలలో కర్ణాటక ముఖ్యమంత్రి యడియూరప్పతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జగన్.. ప్రత్యేక విమానంలో రేణిగుంట నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రికి వచ్చారు. తన మామ గంగిరెడ్డిని పరామర్శించేందుకు సీఎం జగన్ తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్‌కు విచ్చేశారు. జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి గంగిరెడ్డి అనారోగ్యంతో కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ ఆసుపత్రికి వెళ్లి తన మామను పరామర్శించారు.

## మహిళా మిత్ర కార్యక్రమం



**విజయవాడ సెప్టెంబర్, 24 వార్తావళి :** విజయవాడ నగర పోలీస్ కమిషనర్ బి శ్రీనివాస్ ఆదేశాల మేరకు విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో గురువారం నాడు ఏ సి పి సుధాకర్ ఆధ్వర్యంలో మహిళా మిత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి పి బి శ్రీనివాసులు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ సైబర్ మిత్ర నెంబర్ 9121211100 నెంబర్ ను రిలీజ్ చేస్తూ విజయవాడ నగర వాసులు ఎటువంటి సమస్య ఉన్న ఈ నెంబర్ కు తెలియజేయవలసిందిగా కమిషనర్ బి.శ్రీనివాసులు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ వేస్ట్ డివిజన్ సిఐలు వెంకటేశ్వర్లు, ఉమర్ మురళీకృష్ణ, శ్రీధర్ మరియు ఆయా స్టేషన్లకు సంబంధించిన ఎస్సైలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఉదయగిరి ప్రాజెక్టు ఎంపిక



**నెల్లూరు సెప్టెంబర్, 24 వార్తావళి :** వరల్డ్ బెస్ట్ ఫీడింగ్ డబ్ల్యూ. బి. డబ్ల్యూ. విన్నర్స్2020 అవార్డుల్లో భారత దేశవ్యాప్తంగా 22ప్రాజెకులు ఎంపిక జరుగగా వాటిలో ఆంధ్రప్రదేశ్ లోని ఉదయగిరి ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్టు అవార్డును అందుకుంది. మారుమూల కరువు పీడిత ప్రాంతమైన ఉదయగిరి పేరు ఈ అవార్డు తో మరొక సారి జాతీయ స్థాయిలో వినిపించింది . ప్రాజెక్టు బ్రెస్ట్ ఫిడింగ్ విన్నర్ జాబితా లో జాతీయ స్థాయి లో చేరిన సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో ని అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగ్ నిధులు విడుదల చేయాలంటూ డిప్యూటీ సీఎంకు వినతి



**నెల్లూరు సెప్టెంబర్, 24 వార్తావళి :** రాష్ట్రవ్యాప్తంగా మసీదులకు, ఇమామ్లకు కేటాయించిన నిధులు కొన్ని పెండింగ్లో ఉన్నాయని ఆ నిధులను మంజూరు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం అంజాద్ బాష ను సచివాలయంలో కలిసి ఉదయగిరి వైఎస్ఆర్సిపి నాయకులు ఖిల్జీ సలీం గురువారం వినతిపత్రం అందజేశారు. వక్ఫ్ ఆస్తులు కూడా పరిరక్షణ చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అయన వినతి పత్రం లో కోరారు. మునుపు ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం అమలు చేస్తుందని ఈ ప్రభుత్వానికి మైనారిటీ లు రుణ పడి ఉంటారని ఆగిపోన నిధులను కుడా త్వరగా విడుదల చేయాలి అని అయన కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ, కర్ణాటక సీఎంలు



**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ ఏపీ, కర్ణాటక ముఖ్యమంత్రులు శ్రీనివాసుని దర్శించుకున్నారు. దేవదేవుని దర్శనం ముగించుకున్న అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, యడ్యూరప్ప ఆలయం ఎదురుగా ఉన్న నాదనీరాజనంలో నిర్వహించిన సుందరకాండ పారాయణంలో పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం కరోనా నేపథ్యంలో టీటీడీ గత మార్చి నెల నుంచి ధన్వంతరి మహాయాగం, ధన్వంతరి యోగ వశిష్ఠం, గీతా పారాయణం, సుందరకాండ పారాయణం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అంతకుముందు, దర్శనానికి వచ్చిన కర్ణాటక సీఎంకు, మహాద్వారం ప్రవేశ మార్గం దగ్గర ఏపీ ముఖ్యమంత్రి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేదపండితులు ఇరువురు ముఖ్యమంత్రులకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్‌తో పాటు టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే రోజా పాల్గొన్నారు.

## అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ ఛైర్మన్ శేఖర్ బసు కన్నుమూత



అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ ఛైర్మన్ శేఖర్ బసు (68) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం కన్నుమూశారు. దేశంలో అణుశక్తి అభివృద్ధి శేఖర్ బసు ఎంతగానో కృషిచేశారు. దేశంలో తొలి అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్ రూపకల్పనలో శేఖర్ బసు ప్రముఖ పాత్ర పోషించారు. భారత అణుశక్తి కార్యక్రమంలో నాలుగు దశాబ్దాలపాటు సేవలు అందించారు.

## ఆంధ్ర మహావిష్ణువు ఆలయం, శ్రీకాకుళం, కృష్ణాజిల్లా



కృష్ణాజిల్లా విజయవాడకు సుమారు 65 కిలోమీటర్ల దూరంలో ఘంటసాల మండలంలోని, దివిసీమలో కృష్ణానదీ తీరాన, శ్రీకాకుళం అనే గ్రామంలో ఆంధ్ర మహావిష్ణువు ఆలయం వుంది. ఈ దేవాలయం చాలా ప్రాచీన ఆలయం అని ఇక్కడి ప్రజలు చెబుతున్నారు. ఇందులోని మహావిష్ణువు ఆంధ్ర భాషా ప్రియుడని అంటారు. ఆ మహావిష్ణువుని ముందుగా బ్రహ్మ ప్రతిష్ఠించి పూజించాడు. శ్రీకాకుళేశ్వరుడు అన్న పేరుతొ ప్రఖ్యాతి చెందాడు. ఇంకా ఈ స్వామివారిని ఆంధ్ర విష్ణువు, ఆంధ్రనాయకుడు మొదలైన పేర్లతో కూడా పిలవబడ్డాడని పురాణాల ద్వారా తెలియజేస్తుంది. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలిసి భక్తుల పాపాలను హరించి వారికి విముక్తి కలిగిస్తున్నాడని భక్తుల నమ్మకం.

అయిదు అంతస్థుల ఎత్తయిన రాజగోపురస్థంభం మీద ఉన్న శాసనం ద్వారా ఈ గోపురాన్ని చోళరాజైన అనంత దండపాలుడు శాలివాహన శకం 1081లో నిర్మించాడని తెలుస్తుంది. తరువాత శ్రీకృష్ణదేవరాయలు క్రీ.శ. 1519లో ఇక్కడికి వచ్చి ఇక్కడ ఉన్న మండపంలో కూర్చుని స్వామిని స్మరిస్తూ ఆముక్త మాల్యద గ్రంథాన్ని రచించాడని తెలుస్తుంది. ఆ మండపాన్ని ఆముక్తమాల్యద మండపంగా పిలుస్తున్నారు. శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయం మూడు భాగాలుగా ఉంటుంది. రంగమంటపం, అంతరాలయం, గర్భగుడి. రంగమంటపంలో నాలుగు స్తంభాల మధ్య నర్తకి నాట్యం చేయడానికి వీలుగా గుండ్రని వేదిక వుంటుంది. గర్భగుడిపై ఉన్న విమానానికి భద్రకోటి విమానం అని పేరు. ఆలయానికి తూర్పు, దక్షిణ గాలిగోపురాలు ఉన్నాయి. రంగమంటపంలో ఉత్తరాభి ముఖంగా దక్షిణ గోడలోని గూడులో భాగ్యలక్ష్మి అమ్మవారు దర్శనం ఇస్తారు. అమ్మవారికి ఎదురుగా ఉత్తరపుగోడలో ఆంజనేయస్వామి విగ్రహం ఉంటుంది. స్వామివారి ఉత్తరభాగ ఉపాలయంలో భూసమేత చిన్నకేశవస్వామివారు కొలువై ఉన్నారు. ఈ ఆలయంలో నిత్యాగ్నిహోత్రం ఒక ప్రత్యేకత. ఏనాడో వెలిగించిన హోమగుండంలోని అగ్నిహోత్రం ఇప్పటికీ సంరక్షించబడటం ఆలయంలో కనిపిస్తుంది. ఈ శ్రీకాకుల క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవించిందని మరొక పురాణ కథనం. చారిత్రకంగా కూడా ఎంతో ప్రాచీనమైన ఈ ఆలయం కాలగమనంతో దేవరకొండ (చల్లపల్లి) ప్రభువుల వశమైంది. వారి కాలంలో దేవాలయం ఎంతో వైభవాన్ని అనుభవించింది. శ్రీనాథుడు మొదలైన ఎందరో కవులు తమ కావ్యాలతో ఈ క్షేత్రాన్ని గురించి, స్వామియొక్క మహత్యం గురించి గొప్పగా వర్ణిస్తూ వ్రాశారు. విజయనగర పతనానంతరం ఈ పంతం అంతా గోల్కొండ నవాబుల పాలనలోకి వెళ్ళిపోయింది. ఆ తరువాత దేవరకొండ ప్రభువు అయిన యార్లగడ్డ కోదండ రామన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారని చరిత్ర. ఇప్పటికీ చల్లపల్లి జమీందారులైన యార్లగడ్డ వంశీయులే అనువంశిక ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి రోజు శ్రీరాజ్యలక్ష్మీ సమేత శ్రీకాకుళేశ్వరస్వామిని ఉత్తరద్వార దర్శనం చేసుకుంటే పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది. ప్రతి ఏటా వైశాఖమాసంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.




# గ్యాస్ విక్రయాల్లో భారీ అవినీతి

**మాడుగుల, వార్తావళి సెప్టెంబర్ 24 :** మాడుగుల భారత్ గ్యాస్ విక్రయాల వెను భారీ కుంభకోణం జరుగుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా విక్రయాలు జరపడంతో పాటు, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గ్యాస్ గోడన్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై త్వరలో నిగ్గు తేల్చేందుకు అధికారులు పావులు కదుపుతున్నట్టు తెలియవచ్చింది. గ్యాస్ గోడన్ పరిధిలోనే విక్రయాలు జరపాల్సి ఉండగా ఇతర ప్రాంతాలకు కూడా తరలిస్తున్నట్లు సమాచారం. దీనిపై స్పెషల్ ఫోకస్ తో గ్యాస్ విక్రయాల వెనక అవినీతి బాగోతంపై ప్రత్యేక కథనం తొందరలో వెలువడనుంది.

# ఎన్టీఆర్ఆసుపత్రిలో పనిచేసే పారిశుధ్య కార్మికులును ప్రభుత్వం ఆదుకోవాలి

**బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు**



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు తామంత చాలి చాలని జీతాలు తో అర్ధాకలి తో ఆర్ధిక ఇబ్బందులు తో కష్టాలు పడుతున్నమన్నారు పని భారం పెరుగుతున్నది గాని జీతాలు పెరగడం లేదు అని ఇచ్చే అరకోర జీతాలు కూడా మాకు సక్రమంగా ప్రతి నెల ఇవ్వడం లేదని నెలలు తరబడి బకాయిలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్ని ఇబ్బందులు పడుతున్న సరే తాము కష్టపడి పని చేస్తున్నామన్నారు ఆసుపత్రి లో సిబ్బంది కొరత కారణం గా వారి పని కూడా కార్మికులు మీద పడి పని ఒత్తిడి పెరిగిందన్నారు సుమారు 32 మంది ఉన్నప్పుడుకి కూడా కొంతమందిని ఆసుపత్రి పనులుకి వాడుకుంటున్నారన్నారు ప్రమాద కరమైన వ్యాధులు ఉన్న రోగుల కు కార్మికులు సేవలు అందిస్తున్నప్పటికీ వారికి ఎటువంటి రక్షణ పరికరాలు ఇవ్వడం లేదన్నారు కరోనా సమయం లో తమ ప్రాణాలు కి తెగించి సేవలు అందించినప్పటికీ ప్రభుత్వం కాని ప్రజా ప్రతినిధులు కాని తమ గురించి పట్టించుకోవడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులలో కొంతమంది కరోనా బారిన పడి నప్పటికి ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు వారి సమస్యలు విని సూదికొండ మాణిక్యాల రావు మాట్లాడుతు పారిశుధ్య కార్మికులు సమస్యలు ను ప్రభుత్వం దృష్టి కి తీసుకోని వెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు పారిశుధ్య కార్మికుల జీతాలును నెలకు రూ 15000/లు చేయాలని వారికి నెల నెల సక్రమంగా బకాయిలు లేకుండా జీతాలు చెల్లించలని ఆసుపత్రి లో పారిశుధ్య కార్మికులు సంఖ్య ను పెంచాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు ఆసుపత్రి మరియు కార్మికుల సమస్యలు మీద అధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసారు.

# జీ.ఓ.నెంబరు 17ను రద్దు చేసి రూ.450 కోట్లు బోర్డులో డిపాజిట్ చేయాలి

## ఏఐటీయూసీ డిమాండ్



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** జీ.ఓ.నెంబర్ 17 ను రద్దు చేసి, ప్రభుత్వం దారి మళ్లించిన రూ.450 కొట్లును వెంటనే భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో డిఫాజిట్ చేయాలని.ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షుడు కోన.లక్ష్మణ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎన్ భద్రం, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐపార్టీకార్యాలయం నుండి భవననిర్మాణకార్మికులుర్యాలిగా బయలుదేరి 4రోడ్లుమీదగా ఆర్డివోకార్యాలయం ముట్టడించారు అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికసంఘాలు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును పాలకుల నిర్లక్ష్యానికి గురైందన్నారు.2009 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి కార్మికులను అదుకుంటే, చంద్రబాబు పాలనలో రూ.950 కోట్లు దారిమళ్లించగా, జగన్ మోహన్ రెడ్డి ఏడాదిన్నర పాలనలో రూ.450 కోట్లు జీ. ఓ. నెంబర్ 17 ద్వారా దారిమళ్లించారని అన్నారు. జీ. ఓ.నెంబర్ 17 ను రద్దు చేసి, వెంటనే రూ.450 కోట్లు బోర్డులో డిఫాజిట్ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న క్లైమ్ లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీ. ఓ.నెంబరు 3 ను పునరుద్ధరించాలని కోరారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ను మెరుగులు దిద్ది సుప్రీం కోర్టు తీర్పును కచ్చితంగా అమలు చేసి సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు కార్మికులకు అందించాలని , ఇసుక సరఫరా సులభతరం చేయాలి, జిల్లాలోమరికొన్ని ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలోసంఘంఅధ్యక్షుడు శ్రీరామదాసు. అబ్బులు, నాయకులుదాడి. రామకృష్ణ, సూరిబాబు, చిన్ని. చిన్న, రాము, వెంకటేష్, శ్రీరారాజు, సునీల్,కన్నంనాయుడు, సత్తిబాబు, వీరికి సీపీఐ పార్టీమద్దతుగా నాయకులు తాకాశి. వెంకటేశ్వరరావు , కోరిబిల్లి. శంకరరావు మద్దతు తెలిపారు.

# అక్టోబర్ 1న శారదాపీఠం ప్రాంగణంలో బ్రహ్మాయజ్ఞం

**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, సెప్టెంబర్ 24:** శ్రీ శారదాపీఠం ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి అనుగ్రహంతో అక్టోబర్ 01న జరుగబోయే బ్రహ్మాయజ్ఞం కార్యక్రమ మొదటి ఆహ్వానపత్రిక ను ఈ రోజు విశాఖజిల్లా అధ్యక్షులు పెద్దింటి సూర్యనారాయణ మూర్తి మరియు అనకాపల్లి కన్వీనర్ రాచకొండ శ్రీనివాస శర్మ లు అందజేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం కన్వీనర్ కందాల జగదీష్ శర్మ ,నేతేటి బదరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# హిందువుల మనోభావాలను గౌరవించాలి

**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడుల పై ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి సారించాలని వివాద స్పద వ్యాఖ్యలు చేయడం వలన రాష్ట్రంలో మత సామరస్య సమస్యలు తల్లేతే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం హిందువుల మనోభవాలు దెబ్బ తినకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం కోరారు. బుధవారం స్దానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హిందు దేవాలయాల కు, దేవాలయాల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు.సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ ప్రజల లో మంచి పాలన చేస్తున్నారన్న గుర్తింపును తెచ్చుకుంటున్న నేపథ్యంలో ఇలాంటి ఘటనల ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ప్రతిపక్షాలకు అవకాశాలు ఇచ్చేలా బాధ్యతారా హిత్యంగా మంత్రి కొడాలి వ్యాఖ్యలు ఉన్న నేపథ్యంలో ఉద్రిక్తతలు మరింత పెంచే విధంగా అధికార పార్టీ వ్యవహరించడం తగదన్నారు.ఒకవేళ తమ ప్రభుత్వాన్ని అస్థిర పెంచేందుకే ఈ కుట్ర చేస్తున్నారని ప్రభుత్వం భావిస్తే తక్షణమే విచారణ జరిపించి దోషులను న్యాయం ముందు నిలబెట్టాలని అప్పుడు ప్రభుత్వం పై నమ్మకం పెరుగుతుంది కదా అని సూచించారు తాను మొదటి నుండి చెబుతున్న విషయం అధికార పార్టీకి చెందిన నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు దేవాలయాల పేరిట ఇష్టానుసారంగా దోచుకునే ప్రజలను ఇబ్బంది పెడుతున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు వాటి పేర్లు పెట్టకూడదు విచారకరమన్నారు.

# రాష్ట్ర మంత్రివర్గం నుండి కొడాలి నానిని బర్తరఫ్ చేయాలి

**శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు**



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 24 :**గత సంవత్సరం కాలం నుండి మదపిచ్చితో మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఒక రాష్ట్రమంత్రిగా బాధ్యత కలిగిన వ్యక్తిగా మాట్లాడటం లేదని ప్రతిదానికి రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని ఇటువంటి వ్యక్తి రాష్ట్ర క్యాబినెట్ కి కలంకమని ముఖ్యమంత్రి మౌనం వెనుక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని అర్థమవుతుందని నాగ జగదీష్ అన్నారు హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులపై ప్రజలంతా ముక్తకంఠంతో మనోవేదనతో వారి అభిప్రాయం వ్యక్తపరిస్తే వితండవాదం గా తెలుగు భాషకు వన్నెతెచ్చిన శ్రీ కృష్ణ దేవరాయలు గురించి మాట్లాడడం చరిత్రపై అవగాహన లేక బ్రిటిష్ కాలం నుండి అమలు జరుగుతున్న విషయాన్ని పక్కనపెట్టి అహంకారంతో ప్రజలకు తప్పుడు సంకేతంతో ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల భావాలు తెలియజేస్తూ ఉంటే వారిపై దాడులు అక్రమ కేసులు గృహనిర్బంధంలను పాశవికంగా ఆటవికంగా పోలీసులతో అనచి వెయ్యాలని చూస్తున్నారని కొడాలి నాని మెడలో రుద్రాక్షలు శిలువ ధరించే హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. ఇటువంటి ద్వంద నీతి కలిగిన వ్యక్తి వల్ల సమాజం దెబ్బ తినే పరిస్థితి ఉన్నందున రాష్ట్ర క్యాబినెట్ నుండి వెంటనే తొలగించాలన్నారు. కొడాలి నానికి మానసిక పరిస్థితి బాగా లేనందున మానసిక వైద్యుల తో పరీక్షలు చేయించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకమైన చరిత్ర ఉందని దానికి సనాతనహిందూ సాంప్రదాయాలకు అనుగుణంగా వేల సంవత్సరాలుగా సనాతన ఆగమ శాస్త్రాన్ని అనుసరించి కాలానుగుణంగా ఏ ప్రభుత్వం ఉన్నా దేవస్థానం నిబంధనలు పాటించే భక్తులు రాజకీయ ఇతర దేశ మతస్తులు అనుసరించి స్వామి వారిని దర్శించుకుంటుంటారని అటువంటి సాంప్రదాయానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రులు వక్రభాష్యం చెబుతున్నారు దీనికి మూల్యం చెల్లించుకోవలసిన రోజులు దగ్గరలోనే ఉన్నాయని నాగ జగదీష్ తెలిపారు. జరిగిన పొరపాట్లకు సరిదిద్దుకొని హిందువులకు భక్తులకు క్షమాపణ చెప్పి వేడు కోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు.

# పెట్రోల్ డీజిల్ మీద పన్నుపై పన్ను వేయడం ఎంతవరకు న్యాయం....!

**తెలుగుదేశం పార్టీ విశాఖ అర్బన్ కార్యదర్శి బి.ఎస్.ఎం.కే.జోగినాయుడు**



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** ప్రభుత్వాలు పన్నులు వేయడం చూసాను కానీ పన్ను మీద పన్ను వేయడం ఈ ప్రభుత్వం కె చెల్లుతుందని గురువారం పత్రికా విలేకరుల సమావేశంలో జోగినాయుడు అన్నారు. ప్రజా ప్రయోజన అర్థం భారం మోపక తప్పదని ఇటీవల పెట్రోల్ డీజిల్ పై రూపాయి పెంచుతున్నమనీ పెట్రోల్ పై రూపాయి 32 పైసలు డీజిల్ పై రూపాయి 22 పైసలు రోడ్ డెవలప్మెంట్ సేఫ్ విధించిన ప్రభుత్వం ఆ రూపాయి పైన వ్యాట్ విధించిన విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది అదేంటి ప్రభుత్వం పెంచింది రూపాయి కదా అనుకుంటున్నారా...! ప్రభుత్వం సేస్ విధించింది రూపాయి కానీ దాన్ని విడిగా చూపించకుండా పెట్రోల్ డీజిల్ బేసిక్ ప్రైస్ పై వేసింది దీంతో పెట్రోల్ పై 31% డీజిల్ పై 22.25% విధించే వ్యాట్ దీనిపైనే పడింది చివరకు వినియోగదారులపై పెట్రోల్ లీటర్ రూపాయి 32 పైసలు డీజిల్ రూపాయి 22 పైసలు భారం పడింది సింపుల్ గా చెప్పాలంటే రూపాయి అని చెప్పి పెట్రోల్ పై ముప్పై రెండు పైసలు డీజిల్ పై మరో 22 పైసలు వసూలు చేస్తుంది అంటే ఏడాదికి సగటున 125 కోట్లు రూపాయల ఆదాయం సర్కార్ కు అదనంగా వస్తుంది రూపాయి సిస్ విధించడం వలన 500 కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి అదనంగా వస్తుందని ప్రకటించగా ఈ లోసుగుతో అది 625 కోట్లు అవుతుంది ఈ విషయాలేవీ ప్రజలకు తెలియకుండా ప్రభుత్వం తెలివిగా రూపాయి సేస్ అంటూ సరి పెట్టేసింది కావున సైలెంట్ గా అదనపు భారం మోపడం వల్ల తీవ్ర విమర్శలు ప్రభుత్వంపై వ్యక్త మవుతున్నాయి మరింత ఆదాయం పొందే ఉద్దేశంతో పెట్రోల్ బంకులు ఇచ్చే బేసిక్ ధరలోనే ఈ భారం మోపారు బేసిక్ ధర ంతాజా సేస్ ను మొదటి రెండు కాంపోనెంట్లు గా చూపించి పెట్రోల్ పై 31 శాతం వ్యాట్ వేసింది ప్రభుత్వం అదేవిధంగా బేసిక్ ధర తాజా సేస్ పై 22.25% డీజిల్ పై వ్యాట్ వేసింది వ్యాట్ మరో కాంపోనెంట్ కావడంతో మొదటి రెండింటి పై వ్యాట్ పడింది ఆ తర్వాత నాలుగవ కాంపోనెంట్ గా అదనపు వ్యాట్ లీడర్ కు 4 రూపాయలు చూపించింది అంటే అదనపు వ్యాట్ పై మాత్రమే ఇతర పన్ను పడలేదు.ఇప్పటికైనా ప్రభుత్వం వారు ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కున్న ధోరణి మానుకోవాలని జోగి నాయుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఇక కరోనా టెస్టులు రోబోలే తీస్తాయి..

## సింగపూర్ వినూత్న ప్రయత్నం



కరోనా వైరస్‌ను ఎదుర్కొనే దిశగా సింగపూర్ సర్కారు ఓ వినూత్న ప్రయత్నం చేసింది. కరోనా పరీక్షల్లో ఆరోగ్య సిబ్బందిని పరిమితంగా వినియోగించడంతో పాటు ఇలాంటి క్లిష్ట సమయంలో వారి కొరతను అధిగమించే లక్ష్యంతో ప్రత్యేక రోబోను అభివృద్ధి చేసింది. ఇకపై 'స్వాబోట్' తోనే స్వాబ్ టెస్ట్‌లు నిర్వహించనున్నారు. నేషనల్ క్యాన్సర్ సెంటర్ సింగపూర్ , సింగపూర్ జనరల్ ఆస్పత్రి వైద్యులు మెడికల్ రొబొటిక్స్ టెక్నాలజీ కలిగిన బయోబోట్ సర్జికల్ సంస్థ భాగస్వామ్యంతో 'స్వాబోట్'ను రూపొందించారు. శిక్షణ కలిగిన తమ దేశ ఆరోగ్య సిబ్బందికి కోవిడ్ ముప్పు లేకుండా.. కరోనా టెస్టుల్లో వారి సేవల్ని పరిమితం చేసేలా ఈ రోబోలను అభివృద్ధి చేశారు. రోగుల ముక్కు నుంచి ఆటోమేటిక్‌గా ఈ రోబోలే స్వాబ్ తీస్తాయని ఆ సంస్థలు తెలిపాయి. ఈ స్వాబోట్ స్వీయ నిర్వహణ కలిగి ఉంటుందని, రోగులు దీన్ని తమ ఇష్టప్రకారం వినియోగించుకొనే అవకాశం ఉన్నట్టు తెలిపింది.

# కంచి మఠం వృద్ధాశ్రమంలో 34మంది వృద్ధులకు కరోనా వైరస్




కాంచీపురం శంకరమఠం వృద్ధాశ్రమంలో 34మందికి కరోనా సోకింది. తమిళనాడులో కరోనా వైరస్ రోజురోజుకు పెరుగుతోంది. రోజువారీగా ఐదు వేల మందికి కరోనా వైరస్ సోకిందని తమిళనాడు ఆరోగ్య శాఖ వెల్లడించింది. సోమవారం ఒకే రోజులో 5,337 మందికి కరోనా వైరస్ సోకింది. దీంతో కరోనా కేసుల సంఖ్య 5,52,674కి పెరిగింది. ఈ నేపథ్యంలో రాణిపేట జిల్లా, ఆర్కాడు, కలవై సమీపంలో వున్న కంచి శంకర మఠానికి చెందిన వృద్ధుల ఆశ్రమంలో 64 వృద్ధులకు కరోనా సోకినట్లు తెలిపింది. దీంతో కరోనా సోకిన వారిని వాలాజాబాద్‌లోని ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు. కరోనా సోకిన వృద్ధుల్లో 60 నుంచి 90 ఏళ్ల వయస్సు లోపు వారేనని కంచి శంకర మఠం తెలిపింది.

# 1న వృత్తి పన్నుకు సంబంధించి నూతన వెబ్ సైట్ ప్రారంభం

**చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ పియూష్ కుమార్**



**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 24 :** అక్టోబరు 1వతేదీన వృత్తి పన్ను వసూలుకు సంబంధించి నూతన వెబ్ సైట్ ను ప్రారంబించడం జరుగుతుందని చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ పియూష్ కుమార్ వెల్లడించారు. గురువారం అమరావతి సచివాలయంలోని నాల్గవ భవనంలోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో వృత్తి పన్ను వసూలుకు సంబంధించిన 18శాఖలకు చెందిన శాఖాధిపతులతో ఆయన సమీక్షించారు.ఈసందర్భంగా పియూష్ కుమార్ మాట్లాడుతూ వృత్తి పన్ను చట్టానికి సంబంధించి గత ఆగస్టు 24వతేదీన జారీ కాబడిన జిఓ సంఖ్య 664 ప్రకారం ప్రతి సర్వీస్ ప్రొవైడర్ వృత్తి పన్ను చెల్లించారా లేదా అనేది పరిశీలించాలని అన్నారు. ఇందుకు గాను సర్వే నిర్వహించి మరిన్ని రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అంతేగాక 10 రోజుల్లోగా నూతన వృత్తి పన్ను చట్టానికి అనుగుణంగా అమెండ్మెంట్స్ చేసుకుని ప్రభుత్వ అనుమతి తీసుకుని ఆమేరకు వృత్తి పన్ను వసూలులో మరింత మెరుగైన ప్రగతి సాధించేలా ఆశాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ పియూష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2019-20 ఆర్థిక సంవత్సరంలో 233 కోట్ల రూ.లు వృత్తి పన్ను వసూలు కావడం జరిగిందని దీనిని ఈఏడాది రెట్టింపు మేర వసూలు చేసేందుకు అవసరమైన కృషి చేయాలని ఆయా శాఖల అధికారులకు పియూష్ కుమార్ సూచించారు.ఇంకా ఈసమీక్షా సమావేశంలో వృత్తి పన్ను వసూలుకు సంబంధించి లక్ష్యాలను అధికమించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖాధి పతులకు ఆయన తగిన సూచనలు అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్టాంపులు రిజిస్ట్రేషన్ల ఐజి సిద్ధార్థ జైన్,ఉన్నత విద్యాశాఖ కమీషనర్ ఎం.ఎం.నాయక్,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అదనపు కమీషనర్ కెఎల్ భాస్కర్ ఇంకా వాణిజ్య పన్నులు,రవాణా, ఎక్సైజ్ తదితర 18 విభాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పెళ్లి చేసుకోండి కట్నం మేము ఇస్తాం



జపాన్ లో ప్రభుత్వం తాజాగా సరికొత్త పథకం ప్రకటించింది. కొత్తగా పెళ్లి చేసుకునేవారికి జపాన్ ప్రభుత్వం భారీ కానుకలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ముందు అమ్మాయి మేడలో మూడు ముళ్ళు వేయండి తరువాత నాలుగు లక్షలు తీసుకోండి అంటోంది అక్కడి సర్కారు. అయితే దీనికోసం మీరు జపాన్ లో మాత్రమే పెళ్లి చేసుకోవాలి. మీకు నమ్మడానికి కాస్త వింతగా అనిపించినా ఇదే నిజం. . రోజురోజుకూ తగ్గుతున్న జనాభా ఆర్ధిక సమస్యల కారణంగా పెళ్లి చేసుకోవడానికి యువత నిరాకరిస్తుండటంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఎందుకంటే ఇలా పెళ్లి కాని ప్రసాదుల సంఖ్య పెరిగితే జపాన్ లో కుటుంబ వ్యవస్థ నాశనం అయ్యే అవకాశం ఉంది. దీంతో దేశ మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. అందుకే కొత్తగా పెళ్లి చేసుకోవాలి అనుకుంటున్న జంటకు అక్కడి ప్రభుత్వం నాలుగున్నర లక్షల బహుమతి ఇవ్వాలి అని నిర్ణయించిదట.జపాన్ లో వయస్సు పై బడ్డ వాళ్ల సంఖ్య చాలా ఎక్కువ గా ఉంది. యువకుల సంఖ్య బాగా తగ్గుతోంది. దీనికి ప్రధాన కారణం పెళ్లి పై అక్కడ చాలా మందికి అయిష్టం పెరిగటం. పన్నెండు కోట్ల జనాభా ఉన్న జపాన్ లో కుటుంబ జీవితం ప్రారంభించాలి అనుకుంటున్న వారికి ఇలా గోల్డెన్ ఛాన్స్ ఇస్తోంది. న్యూలీవెడ్స్ అండ్ న్యూ లైఫ్ సపోర్ట్ ప్రాజెక్ట్'లో భాగం గా అక్కడ మున్సిపాలిటీల లో ఉండాలని నిర్ణయించుకునే జంటలకు వచ్చే ఏప్రిల్ నుంచి ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. పెళ్లి చేసుకునేవారికి సుమారుగా రూ. 420000 ప్రోత్సాహకం ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. అయితే ఆయా జంటలకు వార్షిక ఆదాయం 5.4 మిలియన్ యెన్లు ఉండాలనే నిబంధనను పెట్టింది. కాగా గతేడాది జపాన్లో 8.65 లక్షల మంది జన్మిస్తే.. 13 లక్షల మందికి పైగా చనిపోయిన సంగతి తెలిసిందే.



# విశాఖపట్నం వార్తలు

## ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై వ్యాజ్యం దాఖలు

**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 24:** ఆంధ్రయూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ (ఎఫ్.ఏ.సి ) ఆచార్య పి.వి.జి. డి. ప్రసాద్ రెడ్డి పాలనలో జరిగిన అవినీతి అక్రమాల పై రాష్ట్ర హై కోర్ట్ లో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. ప్రణవ్ గోపాల్. ఆంధ్ర యూనివర్సిటీ లో జరిగిన అక్రమాల పై రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం లో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు 247 / 2020 గా నమోదు. ఆచార్య పి.వి.జి. డి. ప్రసాద్ రెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఉన్నత విద్యా శాఖ, రిజిస్ట్రార్ ఆంధ్ర యూనివర్సిటీ తదితర ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్. ఆంధ్ర యూనివర్సిటీ లో జరిగిన అవినీతి అక్రమాల పై రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం లో టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్ గోపాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం లో పిటిషనర్ తరుపున వాదనలు వినిపించిన ప్రముఖ న్యాయ వాది సిద్దాని శ్రీ వెంకటేష్, అవినీతి, అవకతవకల పై రాష్ట్ర హై కోర్ట్ సీరియస్. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్. దీనిపై నవంబర్ 2కి వాయిదా వేస్తూ ప్రతి వాదులకు హై కోర్ట్ నోటీసులు జారీ చేసింది.

## బెలూన్‌తో నడిచే స్కై మెషిన్..

### రామగుండం యువకుడి అద్భుతం

బెలూన్‌తో నడిచే స్కై మెషిన్..వినడానికే వింతగా ఉంది కదా..బెలూన్ తో ట్రైనర్ల సాయంతో ఆకాశాన్ని కొంతమేర చుట్టేయచ్చు. కానీ రామ గుండానికి చెందిన యువకుడు రుపొందించిన స్కై డ్రైవ్ మెషిన్ నూతన అద్భుతాన్ని ఆవిష్కరించింది. ఆ స్కై డ్రైవ్ మెషిన్ గాల్లో చక్కర్లు కొట్టే వీడియోలు చూసి అర్జున్ ప్రతిభను అంతా మెచ్చుకుంటున్నారు. ప్రపంచంలో 1903 సంవత్సరానికి ముందు రవాణా వ్యవస్థ పెద్దగా లేదు. గుర్రపు బండ్లు ఎద్దుల బండ్లలో ఎక్కి తిరిగేవారు. ఆ తర్వాతి కాలంలో సైకిళ్లు రిక్షాలు వచ్చాయి. అలా ఎప్పటి కప్పుడు రవాణా సాధనాలు మనిషి కనిపెడుతూ ముందుకు సాగాడు. 1903లో అమెరికాకు చెందిన రైట్ బ్రదర్స్ ఏకంగా గాలిలో ఎగిరే విమానాలను కనిపెట్టారు. 1904 1905 సంవత్సరాల్లో విమానాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు విమాన రంగంలో పలు మార్పులొచ్చాయి. పలు నూతన ఆవిష్కరణలు ప్రారంభమయ్యాయి. హెలికాప్టర్లు యుద్ధ విమానాలు ఎన్నోన్నో తయారయ్యాయి. తాజాగా రామగుండంకు చెందిన అర్జున్ ఓ అద్భుతాన్ని సృష్టించాడు. గాలిలో నడిచే సరికొత్త వాహనాన్ని సృష్టించాడు. ఇంజిన్ కు మూడు టైర్లు అమర్చుకుని ఒక సరికొత్త వాహనాన్ని తయారు చేశాడు. ఆ వాహనంలో ఒకరు కూర్చోవచ్చు. ఆ వాహనానికి గాల్లో స్కై డ్రైవ్ లకు కట్టుకునేటు వంటి పెద్ద బెలూన్ కట్టారు. ముందుగా ఆ వాహనాన్ని కొద్ది దూరం మామూలుగా నడుపుకుంటూ పోగానే ఇంజన్ వెనుక భాగంలో కట్టిన బెలూన్ గాల్లోకి లేచి బ్యాలన్స్ గా నిలుస్తుంది. ఆ సమయంలో అమాంతంగా ఆ వాహనాన్ని గాల్లోకి ఎగిరించగానే అప్పటికే ఎగురుతున్న బెలూన్ల సాయంతో ఆ ఇంజిన్ పైకి వెళ్లడం మొదలవుతుంది. ఆ బెలూన్ల సాయంతో ఆ వాహనాన్ని అర్జున్ హెలికాప్టర్ తిరిగేంత ఎత్తుకు తీసుకెళ్లి చాలా సేపు ఆకాశంలో చక్కర్లు కొట్టాడు. అచ్చు హెలికాప్టర్ లాగే ఆ వాహనాన్ని నలు దిశలా నడిపాడు. ఆ తర్వాత ఎక్కడి నుంచి టేకాఫ్ తీసుకున్నాడో అక్కడికి తిన్నగా చేరుకొని సురక్షితంగా ల్యాండ్ అయ్యాడు. బెలూన్ల సాయంతో ఆకాశంలో కొంతవరకు స్కై డ్రైవ్ చేయొచ్చు.కానీ అర్జున్ రూపొందించిన స్కై మెషిన్ తో ఏకంగా హెలికాప్టర్ లా ఆకాశాన్ని చుట్టేయచ్చు. అర్జున్ తాజాగా గాల్లోకి ఎగిరి చక్కర్లు కొట్టిన వీడియో సోషల్ మీడియాలో విడుదల చేయగా అది వైరల్ గా మారింది. అర్జున్ ప్రతిభను అంతా మెచ్చుకుంటున్నారు. ఓ కొత్త శాస్త్రవేత్త ఆవిర్భవించారని నెటిజన్లు అభినందిస్తున్నారు.

## స్టేట్ టాపర్స్‌కి కార్లు బహుమతిగా ఇచ్చిన ఆ ప్రభుత్వం !

విద్యార్థులకి మంచి ప్రోత్సహాహలు ఇస్తే చదువుపై ఇంకా ఎక్కువ దృష్టి పెడతారని భావించిన ఆ ప్రభుత్వం..స్టేట్స్ టాపర్లకి ఏకంగా కార్లు బాహుమతిగా ఇచ్చింది. 10 12వ తరగతి రాష్ట్ర స్థాయి పరీక్షల్లో రాష్ట్ర టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు జార?ండ్ విద్యాశాఖ మంత్రి కార్లను బహుమతిగా ఇచ్చారు. జార?ండ్ అకాడెమిక్ కౌన్సిల్ నిర్వహించిన 10వ తరగతి 12వ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో అత్యధిక మార్కులు సాధించి టాపర్స్ గా నిలిచిన స్టూడెంట్స్ కు ప్రోత్సాహకంగా జార?ండ్ విద్యాశాఖ మంత్రి జగర్నాథ్ మహతో బుధవారం కార్లను బహుమతిగా అందజేశారు. చదువు పై ఇష్టంతో కష్టపడి చుదువుకుని మంచి మార్కులు సాధించిన టాపర్ల శ్రమను ప్రభుత్వం గుర్తించి ఇంకా మీరు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నామని పొగడ్తలు కురిపిస్తూ రాంచీలోని రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో జార?ండ్ విద్యా మండలి కార్లను బహుమతిగా ఇచ్చింది. కాగా మెట్రిక్యులేషన్ ఫలితాలు విడుదల కాకముందే మంచి ర్యాంక్ సాధించినవారికి కార్లను బహుమతిగా ఇస్తామని మంత్రి ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్నారు. సెప్టెంబర్ 18 న టాపర్స్ పేర్లు ప్రకటించగా వారి మార్క్స్ పేపర్స్ వచ్చిన తరువాత వారికి కార్లను గిఫ్టుగా ఇచ్చారు. ర్యాంక్ సాధించిన విద్యార్థుల్లో అమిత్ కుమార్ 500ల మార్కులకు 91.4 శాతంతో 457 మార్కులతో 12 వ తరగతిలో అగ్రస్థానంలో నిలవగా మనీష్ కుమార్ కటియార్ 98 శాతంతో 457 మార్కులతో 10వ తరగతిలో ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..చదువులో విద్యార్డులకు ప్రోత్సహించటానికి ఇలా వారికి కార్లు గిఫ్టుగా ఇచ్చామని తెలిపారు. టాపర్లుగా నిలిచిన విద్యార్డులకు వారి ఉన్నత చదువుల కోసం తాము ఆర్థికంగా తోడ్పాటునందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 75% మార్కులు సాధించిన విద్యార్థులకు పలువురు విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇచ్చారు.

## టయోటా అర్బన్ క్రూయిజర్ ఆవిష్కరణ

### ప్రారంభ ధర రూ.8.4 లక్షలు




**విశాఖపట్నం:** జపాన్ వాహన దిగ్గజం టయోటా కాంపాక్ట్ ఎ యూవీ మోడల్ అర్బన్ క్రూయిజర్ను విప ణిలోకి విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.8.4 లక్షలుగా నిర్ణ యించారు. టయోటా-సుజుకీ అంతర్జాతీయ భాగస్వామ్యం కింద భారత్ లో విడుదల చేసిన రెండో మోడల్ అర్బన్ క్రూయిజర్ కావడం గమనార్హం. ఇంతకు ముందు ప్రీమియం హ్యాచ్ బ్యాక్ గ్లాంజాను తీసుకొచ్చారు. కే-సిరీస్ 1.5 లీటర్ 4-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన అర్బన్ క్రూయిజర్ మాన్యు వల్ ట్రాన్స్మిషన్, ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ సదుపాయాల్లో లభించనుంది. మధ్య, అధిక, ప్రీమియం వేరియంట్ల ధరల శ్రేణి రూ.8.4- 11.30 లక్షలుగా ఉంది. అక్టోబరు మధ్య నుంచి అర్బన్ క్రూయిజర్ డెలివరీలను టయోటా కిర్లో స్కర్ మోటార్ ప్రారంభించనుంది. భారత్ తో పాటు అంతర్జాతీయంగా సుజు కీతో భాగస్వామ్యం బాగా నడుస్తోందని, అర్బన్ క్రూయిజర్తో ఇది మరింత బలోపేతం కానుందని టయోటా కిర్లోస్కర్ డైరెక్టర్ మసకజు యోషిమురా పేర్కొన్నారు. కొత్త మోడల్ మారుతీ విటారా బ్రెజా, హ్యుందాయ్ వెన్యూ, కియా సొనెట్, హొండా డబ్ల్యూఆర్-వీ, మహీంద్రా ఎక్స్ యూవీ 300, టాటా నెక్సాన్, ఫోర్డ్ ఎకోస్పోర్ట్ మోడళ్లతో పోటీపడనుంది.

## 20 నుంచి కళాకారుల క్రికెట్ టోర్నమెంట్



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 24:** విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో జరగనున్న కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ నీ మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాసరావు గారు గురువారం మధ్యాహ్నం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ టాలెంట్ తో ప్రేక్షకులకు ఆహ్లాదాన్ని పంచే కళాకారులకు ఇటువంటి టోర్నీలు ఆటవిడుపుగా ఉంటాయని, అలాగే కళాకారులకు క్రీడలు మంచి దేహ దారుఢ్యాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయని శ్రీ గంటా శ్రీనివాసరావు గారు అన్నారు. వచ్చే నెల 20 21 22 తేదీలలో నగరంలోని పోలీసు మైదానంలో ఈ టోర్నమెంట్ జరుగుతుంది. మొత్తం 11 జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన కళాకారుల జట్టుతో తోపాటు విశాఖకు చెందిన ఈవెంట్ మేనేజర్లు, సింగర్స్, డెకరేషన్ , సౌండ్ అండ్ లైటింగ్, కళాకారులు తో పాటు జర్నలిస్టులు కూడా ఒక్కొక్క టీమ్ గా ఏర్పడి ఈ టోర్నీలో పాల్గొంటాయని చెప్పారు. రోజుకు నాలుగు మ్యాచ్ లు ఉంటాయని , ఒక్కో జట్టు 10 నిర్ణీత ఓవర్లలో మ్యాచ్ ఆడతాయని చెప్పారు .. ట్రోఫీలు తో పాటు విజేతలకు పాతిక వేలు, 10, 000, 5000 రూపాయల ప్రైజ్ మనీ కూడా ఉంటుందని టోర్నీ నిర్వహకులు కే . జనార్ధన్ తెలిపారు. ఈ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కె. రమణ రావు తో పాటు సహాయ కార్యదర్శి ఎం .శివ జ్యోతి, ధనంజయ్ సింగర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో త్వరలో ఆహార శుద్ధి విధానం

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 24:** రాష్ట్రంలో త్వరలో ఆహార శుద్ధి విధానాన్ని(ప్రకటించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు వెల్లడించారు.గురువారం అమరావతి సచివాలయం రెండవ భవనంలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తన పాదయాత్రలో రైతాంగ సమస్యలను తెల్సుకున్న సియం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతు సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా పెట్టుకుని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను శరవేగంగా అమలుచేయండ జరుగుతోందని పేర్కొన్నారు.ముఖ్యంగా ఆయిల్ ఫామ్ రైతులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుని వెంటనే 80కోట్ల రూ.లు నిధులు విడుదల చేయడం జరిగిందని చెప్పారు.ఆయిల్ ఫామ్ రైతులకు ఏవిధంగా మెరుగైన ధర అందించాలనే దానిపై ప్రత్యేక దృష్టిపెట్టి రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా టన్నుకు 10వేల 74 రూ.లుగా ఉన్న ధరను 11వేల రూ.లకు పెంచడం జరిగిందని తెలిపారు.తెలంగాణా రాష్ట్రంలో టన్నుకు 10వేల 903 రూ.లు ధర చెల్లిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ రైతుకు మరింత ప్రయోజనం కల్పించే లక్ష్యంతో ఈరైతులకు కనీస మద్ధత్తు ధర ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సియం జగన్మోహన్ రెడ్డి లేఖ వ్రాశారని మంత్రి కన్నబాబు వివరించారు.



పెందుర్తి మండలం సరిపల్లి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్ సందర్శించి, 35 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సచివాలయ భవనాన్ని పరిశీలించారు.

\- వార్తావళి, పెందుర్తి



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 58 వ వార్డు శ్రీ పెంటమాంబా సంక్షేమ సేవా సంఘం వారు ఎదురు వానిపాలెం లో ఉన్న పలు సమస్యలు విన్నవించడంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మీ డాక్టర్ : లివిజయ ప్రసాద్ మళ్ళలి మాజీ విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్.

\- అర్జా రాజేష్ వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ దక్షిణం

## మంత్రి జయరాంపై విశాఖ ఏసీబీ అధికారులకు అయ్యన్న ఫిర్యాదు

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 24:** ఈఎస్ఐ కుంభకోణం నిందితుడికి మేలు చేసేందుకు బెంజ్ కారు తీసుకున్నారని పేర్కొన్నారు. తన ఆరోపణలపై కనీసం ముఖ్యమంత్రి స్పందించలేదన్నారు. టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా స్పందన లేదని చెప్పారు. ఏసీబీ వద్ద న్యాయం జరుగుతుందని ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఏసీబీ వద్ద కదలిక లేకపోతే గవర్నర్‌ను కలుస్తామని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

## వాదనలకు సమయం కాదు.. బిల్ గేట్స్ !

కరోనా మహమ్మారి విజృంభణతో ప్రపంచ వ్యాప్తంగా చాలా సంస్థలు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చేశారు. ఈ సంస్కృతి బాగా పని చేస్తోందని వైరస్ ముగిసిన తర్వాత కూడా చాలా కంపెనీలు దీనిని కొనసాగిస్తాయని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ చెప్పారు. కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కంపెనీలు తప్పనిసరిగా వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాల్సి వచ్చిందని కానీ ఇది బాగా వర్క్ అయింది అని కరోనా నేపథ్యంలో ప్రపంచ దేశాలు లాక్ డౌన్ విధించాయి. దీంతో ఐటీ సంస్థలు సహా వివిధ రంగాల్లో వెసులుబాటు ఉన్న అన్ని సంస్థలు ఇంటి నుండి పనిని ఇచ్చాయి. టీసీఎస్ వంటి కంపెనీలు రానున్న అయిదేళ్లలో 75 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ ఉండేలా చూస్తామని ఇప్పటికే ప్రకటించింది.'వర్క్ ఫ్రమ్ హోమ్ చాలా బాగా వర్క్ అవుతోందని కరోనా మహమ్మారి నుండి బయటపడిన తరువాత కూడా దీనిని కొనసాగిస్తారు' అని భావిస్తున్నానని బిల్ గేట్స్ ఎకనమిక్ టైమ్స్ నిర్వహించిన ఆన్ లైన్ బిజినెస్ సమ్మిట్ లో చెప్పారు. అయితే ఈ మహమ్మారి ముగిసిన అనంతరం కార్యాలయాలలో ఎంత శాతం మంది ఉండాలనే అంశంపై ఆలోచించాలని ఈ అంశంపై దృష్టి సారించాలన్నారు. చాలా కంపెనీలు 50 శాతం కంటే తక్కువ మంది ఉద్యోగులు కార్యాలయాలకు రప్పించే విషయం పై చర్చిస్తున్నాయని తెలిపారు.

## అవగాహనతో కోవిడ్‌ను అరికట్టాలి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 24:** కోవిడ్‌పై అవగాహన కల్పించడంలో జాతీయ సేవ పథకం వలంటీర్లు భాగం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో యూనిసెఫ్(హైదరాబాద్) మంజూరు చేసిన నూతన ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సంపూర్ణ అవగాహనతో కోవిడ్‌ను అరికట్టాలని సూచించారు. యూనిసెఫ్ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని వివిధ వర్గాల ప్రజలకు కోవిడ్‌పై విస్తృత అవగాహన కల్పించనున్నారు. కళాశాలతో సమన్వయం చేస్తూ సమాజంలో అన్నివర్గాలను భాగం చేయాలని వీసీ సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వలంటీర్లకు వీసీ ప్రసాద రెడ్డి హైజీన్ కిట్లను పంపిణీ చేశారు. వర్సిటీ పరీక్షల కేంద్రాలవద్ద సైతం కోవిడ్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని వీసీ సూచించారు.జాతీయ సేవాపథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ నగరంలో 5 కళాశాలలకు చెందిన 120 వలంటీర్లు పాల్గొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇటిఐ సమన్వయకర్త డాక్టర్ పి.రామ చంద్రరావు, ప్రోగ్రాం అధికారులు పి.రోజ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత మరియు డిస్ ఇన్ఫెక్షన్‌ల ప్రాధాన్యతలపై హార్పిక్ ప్రత్యేక శ్రద్ధ



**విశాఖపట్నం:** 100 సంవత్సరాలుగా, హార్పిక్ పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పారిశుద్ధ్య పరిష్కారాల్ని పూర్తి ప్రపంచానికి కేటాయించే దిశగా పని చేస్తోంది. భారతదేశంలో మరుగుదొడ్ల సంరక్షణ తరగతిలో నాయకునిగా, హార్పిక్ దశాబ్దాలుగా భారతదేశపు ఇళ్లల్లో ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం కోసం కృషి చేస్తోంది. హార్పిక్ టాయ్ లెట్ క్లీనర్ మరియు హార్పిక్ బాత్రూం క్లీనర్ రెండూ కూడా అంతర్జాతీయంగా గుర్తించబడిన బయటి ప్రయోగశాలలుచే పరీక్షించబడ్డాయి మరియు నీరు కలపకుండా ఉపయోగించినప్పుడు 99.9% క్రిముల్ని మరియు సార్స్ -కోవ్ -2 (కోవిడ్ -19) వైరస్ లని ప్రభావవంతంగా హతమారుస్తాయని నిరూపించబడ్డాయి. తమ కుటుంబ ఆరోగ్యం మరియు సంక్షేమాన్ని కాపాడటానికి ఇంట్లో బాత్రూంలు మరియు మరుగుదొడ్లను పరిశుభ్రంగా మరియు డిస్ ఇన్ఫెక్షన్ చేయడం పై హార్పిక్, తన కొత్త బ్రాండ్ కాంపైన్-' సాఫ్ నహీ స్వఛ్' తో వినియోగదారులకు అవగాహన కలిగిస్తోంది. సౌత్ ఆసియా ఆర్ బీ హైజీన్,సీఎంఓ మరియు మార్కెటింగ్ డైరక్టర్ సుఫీస్ అనేజా ఇలా అన్నారు, "ప్రపంచవ్యాప్తంగా పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పారిశుద్ధ్యం పరిష్కారాల్ని అందుబాటులో ఉండేలా కేటాయించడంలో గత 100 సంవత్సరాలుగా హార్పిక్ ఛాంపియన్ గా ఉంది. ప్రవర్తనలో మార్పు కలిగే విధంగా దీని సమాచారం దృష్టి సారించింది. మా కొత్త ' సాఫ్ నహీ స్వఛ్' కాంపైన్‌తో, తమ ప్రియతముల్ని సురక్షితంగా ఉంచడానికి ఇంట్లో గొప్ప డిస్ ఇన్ఫెక్షన్ అవలంబించాలని మేము వినియోగదారుల్ని కోరుకుంటున్నాము. హార్పిక్ టాయ్ లెట్ మరియు బాత్రూం క్లీనర్స్ గొప్ప పరిశుభ్రత మరియు డిస్ ఇన్ఫెక్షన్ ని కేటాయించడం మాత్రమే కాకుండా కోవిడ్ -19 వైరస్ ని హతమార్చడంలో కూడా ప్రభావవంతమైనదిగా గుర్తించబడింది, సాధారణంగా ఉపయోగించే డిటర్జెంట్స్ కంటే ఎంతో నీటి సామర్థ్యాన్ని కలిగి ఉంది." బ్రాండ్ ప్రచారకర్త, నటుడు అక్షయ్ కుమార్ మాట్లాడుతూ, " హార్పిక్ తో సంబంధాన్ని కలిగి ఉండటం వలన భారతీయ ప్రేక్షకుల్ని చేరుకోవడానికి మరియు ఉత్తమమైన పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యాల ఆవశ్యకత పై భారతీయ ప్రేక్షకులకు అవగాహన కలిగించడంలో నాకు సహాయపడింది. అనారోగ్యాన్ని కలిగించే క్రిములు ఉండే చేతులు కడుక్కోవాలి, నేలలు మరియు ఉపరితలాలు డిస్ ఇన్ఫెక్ట్ చేయాలి, మరుగుదొడ్లు మరియు బాత్రూంలను శుభ్రం చేసుకోవాలని ప్రస్తుతం కొనసాగుతున్న మహమ్మారి సమయంలో ప్రతీ ఒక్కరు చైతన్యాన్ని కలిగి ఉండటం అంతే రకమైన ప్రాధాన్యతని కలిగి ఉంది. కేవలం శుభ్రం చేయడం గురించి మాత్రమే కాకుండా తమ బాత్రూంలు మరియు మరుగుదొడ్లను డిస్ ఇన్ఫెక్ట్ చేయడం ద్వారా ఇన్ఫెక్షన్ వ్యాప్తిని నివారించాలని వినియోగదారులకు ఈ కాంపైన్ సందేశాన్ని ఇస్తుందని నేను ఖచ్చితంగా చెబుతాను". సౌత్ ఆసియా, ఆర్ బీ హైజీన్, ఆర్ అండ్ డీ డైరక్టర్ డాక్టర్ స్కంధ్ సక్సేనా, మాట్లాడుతూ, "మరుగుదొడ్లు /బాత్రూంలను ప్రభావవంతంగా శుభ్రం చేసే గొప్ప పరిష్కారాల్ని కేటాయించడంలో హార్పిక్ ఒక ముఖ్యమైన బాధ్యత వహిస్తుంది. హార్పిక్ టాయ్ లెట్ క్లీనర్ మరియు హార్పిక్ బాత్రూం క్లీనర్ రెండూ కూడా, నీరు కలపకుండా ఉపయోగించినప్పుడు సార్స్-కోవ్-2 వైరస్ లని విజయవంతంగా హతమారుస్తాయని శాస్త్రీయంగా నిరూపించబడ్డాయి. కాబట్టి ఈ ఉత్పత్తులు, ఈ కఠినమైన సమయంలో ఇళ్లు మరియు కుటుంబాల్ని కాపాడటంలో ఇవి సహాయపడుతున్నాయి." హార్పిక్ ప్రకటన ఫిల్మ్ ని హవాస్ మీడియా తయారు చేసింది.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006